తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 24 డిసెంబర్ 2024 | పేజీలు-14

## ప్రతీ పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతికేలా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇచ్చిన మహానేత, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ .



**ప్రజా జ్యోతి ప్రతినిధి మేడ్చల్ జిల్లా డిసెంబర్ 23**

ఈరోజు దుందిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం నుండి సికింద్రాబాద్ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చి ఆత్మగౌరవంతో జీవించేలా చేసిన మహానేత బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు అని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్మించినటువంటి ఇరుకు ఇరుకు ఇళ్లను కాకుండా విశాలవంతమైన ఇళ్లను నిర్మించి ఇచ్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు. నిరుపేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంగా ఇప్పటికే కుత్బుల్లాపూర్ లోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యుత్, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, బస్సు సదుపాయం వంటి వసతులు కల్పించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని, త్వరలోనే అన్ని మౌలిక వసతులు పూర్తిచేస్తామన్నారు. అనంతరం బస్సులో నాయకులు, ప్రయాణికులతో కలిసి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, ఆనంద్ కుమార్, బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బౌరంపేట పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, బిఆర్ఎస్ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదు

- శ్రీతేజ్‌కు రూ.50లక్షల చెక్కు అందించిన మైత్రీ మూవీస్
- అల్లు అర్జున్ ఇంటిపై దాడిని ఖండించిన కోమటిరెడ్డి
- కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను పరామర్శించిన మైత్రీ మూవీస్ నిర్మాత నవీన్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్**

సంధ్య థియేటర్లో జరిగిన ఘటన అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలను చేసి రాద్ధాంతం చేయడం మానుకోవాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సికింద్రాబాద్? కిమ్స్ హాస్పిటల్?లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్?ను పుష్ప సినీ నిర్మాత నవీన్?తో కలసి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. మైత్రి మూవీ క్రియేషన్స్ తరఫున నిర్మాత నవీన్, శ్రీతేజ్? కుటుంబానికి 50 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. అల్లు అర్జున్? ఇంటిపై దాడి ఘటనపై ఆయన స్పందించారు.

అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనను ఖండిస్తున్నా

అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సినీ హీరోల, నిర్మాతల ఇళ్లపై దాడి చేయడం, వ్యక్తిగతంగా దూషించడం సరికాదన్నారు. అలా చేస్తే చర్యలు తప్పవని, చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం మానుకోవాలన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో పోలీసు శాఖ చూసుకుంటుందని అన్నారు. తెలంగాణలో సినీ పరిశ్రమను అన్ని రకాలుగా ప్రోత్సాహాన్ని అందించి ముందుకు తీసుకెళ్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం - మిగతా3లో

# రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధం

- అల్లు అర్జున్ ఎపిసోడ్.. కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం
- ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని
- ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలి

**హైదరాబాద్**

సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. అయితే ఈ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర - మిగతా3లో



## మరో శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం.. ఏంటంటే..

**వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు**

**భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ**

**హనుమకొండ :** నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

### ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలి...

సిద్దిపేట జిల్లా : మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌కు అల్లు అర్జున్ మామ

వాస్తవాలు తెలియలాని సీఎం అసెంబ్లీలో మాట్లాడారు : మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్న దానిపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను బీజేపీ జాతీయ నేతల నుంచి రాష్ట్ర నేతల వరకు ప్రొలాంగ్ చేస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. యూపీలో స్వామీజీ ప్రోగ్రాం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 100మంది చనిపోయారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందిందని తెలిపారు. ఫిల్మ్ ఇండస్ట్రీకి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని వాస్తవాలు ప్రజలకు తెలియాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని పేర్కొన్నారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు.

## సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదు

-మొదటిపేజీ తరువాయి

సినీ పరిశ్రమ విషయంలో సానుకూల దృక్పథంతో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనపై ప్రతినిత్యం ఆరా తీస్తున్నారన్నారు. శ్రీతేజ్ కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లుగా కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి తెలిపారు.

“సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను ప్రభుత్వం నిశితంగా పరిశీలించింది. ఈ విషయాన్ని రాజకీయం చేయడం మానుకోవాలి. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడం, దూషించడం సరికాదు. ఇళ్లపై దాడులకు పాల్పడితే చర్యలు తప్పవు. సినీ పరిశ్రమను అన్ని రకాలుగా ప్రోత్సాహాన్ని అందించి ముందుకు తీసుకెళ్తాము. బండి సంజయ్, కిషన్ రెడ్డి, కేటీఆర్?లు ఈ అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారు. రేవతి కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని పూడ్చలేము. బాలుడు శ్రీ తేజ త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలి. శ్రీ తేజ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది.. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది”

## 30న తెలంగాణ కేబినెట్ భేటీ

**హైదరాబాద్ :** ఈ నెల 30వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధం

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో ఇవాళ(సోమవారం)ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభీష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# దిశా, దశ లేకుండా కమలం,...

**హైదరాబాద్ :** శాసన సభ సమావేశాలు వాడి వేడిగా ముగిసాయి.. ఒకవైపు ప్రజాపాలనతో ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పక్క ప్రణాళికలతో పాచికలు కదుపుతోంది. మరోవైపు అందుకు భిన్నంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం కనిపిస్తోంది. ఒకరు తానా అంటే మరొకరు తందాన అన్నట్టుగా అసెంబ్లీ సమావేశాల్లో ఆ రెండు పార్టీలు చేసిన వ్యవహారాన్ని టీవీ సిరియల్‌ల్లా చూస్తూ ప్రజలు నవ్వుకుంటున్న పరిస్థితి. తెలంగాణ పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి మల్లగుల్లాలు పడుతుంది బీజేపీ అధిష్టానం. సమర్థుడైన నేత కోసం ఢిల్లీ పెద్దలు అన్వేషిస్తుంటే.. ఆ పార్టీకి ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు ఎవరి దారి వారిదన్నట్లు వ్యవహరిస్తూ.. బీఆర్ఎస్ తోకలని ముద్ర వేయించుకుంటున్నారు. ఆ క్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపిక అంశం రోజుకొక మలుపు తిరుగుతోంది. నిన్నటి దాక బీసీకి ఇస్తారా..? రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా.? ఏ సామాజిక వర్గానికి ఇస్తారు అనేది సస్పెన్స్ గా ఉండేది. కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తుంటే .. అధిష్టానం లైన్ దాటకుండా మత ప్రాతిపదికన ఉన్న నేతలనే అధ్యక్ష పదవి కోసం ఎంపిక చేస్తారన్న చర్చ మొదలైంది. ఎందుకంటే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలలో అధ్యక్ష ఎంపికపై కేవలం కొంత మంది ఎమ్మెల్యేల అభిప్రాయం మాత్రమే తీసుకున్నారంట. అందులో ప్రధానంగా పైడి రాకేష్ రెడ్డి, రాజసింగ్‌లకు మాత్రమే అధిష్టానం అధ్యక్ష పదవి ఆఫర్ ఇచ్చిందంట. కీలకమైన పార్టీ అధ్యక్ష పదవిపై మిగతా ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకోకపోడం పార్టీలో హాట్ హాట్ టాపిక్‌గా మారింది. అధిష్టానం కేవలం పైడీ రాకేష్ రెడ్డి, రాజాసింగ్ ల అభిప్రాయాలు మాత్రమే వారికి పదవి ప్రతిపాదన పెట్టిన సందర్భంగా పార్టీ పెద్దలకి, వారికి మధ్య చర్చ జరిగిందంటున్నారు. పైడి రాకేష్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి అధిష్టానం ఆఫర్ చేస్తే.. ఆయన నిరాకరించారంట. అధ్యక్ష పదవి ఇస్తానంటే కేవలం మూడు జిల్లాలకే ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వాలని అడిగారంట. అదే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అధ్యక్షులు ఎవరో తేలిపోయిందని, సంక్రాంతి తరువాత కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని .. రాష్ట్రంలో పార్టీ చాలా బలహీనంగా ఉందని.. పార్టీ బలోపేతం కావల్సిన అవసరం ఉందని.. అందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ మూడు జిల్లాలకు ఇన్చార్జ్‌గా ఇవ్వమని అధిష్టానాన్ని అడిగానని పైడి రాకేష్‌రెడ్డి అంటున్నారంట. అధిష్టానానికి పైడి రాకేష్‌రెడ్డి చేసిన ప్రతిపాదన తెలియడంతో పార్టీ వర్గాలు ఆయనపై గుర్రుగా ఉన్నాయి. అంతేకాదు అధ్యక్ష పీఠం ఎక్కేవారు మత మీటర్ లేకుండా కిలో మీటర్ కూడా నడవలేని నేతల కోసమే అధిష్టానం వేతుకుందా? అనే డైలమాలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. అయితే మరోవైపు పైడి రాకేష్ రెడ్డి ఏంటి, అధిష్టానం ఆయనకు అధ్యక్ష పదవి ఆఫర్ చేయడమేంటి?..ఆయన వద్దనడమేంటి? ఎవరి పాటికి వారు అధ్యక్ష పదవి, పార్టీ బలహీనతల గురించి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతుందటంపై రాష్ట్ర నాయకత్వం గుర్రుగా ఉందంట. ఏదేమనా నిజంగా అధిష్టానం ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకే ప్రెసిడెంట్ పోస్టు ఆఫర్ ఇచ్చి ఉంటే.. రాకేష్‌రెడ్డి వద్దనడంతో.. రాజాసింగ్ కొత్త అధ్యక్షుడవుతారా?



అన్నది పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. మొత్తం ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు అటూ అసెంబ్లీలో, ఇటూ మీడియా ముందు ఎవరు, ఎప్పుడు, ఏం మాట్లాడుతున్నారో తెలియక ? ఇటు సొంత పార్టీతో పాటు, అటూ అధికార, విపక్ష పార్టీల్లో నవ్వుల పాలు అవుతున్నారనే టాక్ బలంగా వినిపిస్తుంది. మరి తెలంగాణలో అధికారంపై బోల్డు ఆశలు పెట్టుకున్న ఢిల్లీ కమలనాథులు ఇక్కడ నేతలను ఎప్పటికి? ఎలా? గాడిలో పెడతారో చూడాలి

# శబ్ద కాలుష్యాన్ని నివారించండి

**-ఇప్పలపల్లి దత్తాయపల్లి వేముల నర్వ గ్రామస్తుల ఆందోళన**






**కేశంపేట డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి దత్తాయపల్లి వేముల నర్వ గ్రామాల మధ్యలో గల సర్వేనెంబర్ 39లో వేములనర్వ గ్రామ శివారులో గల భూమి లో క్రషర్ బ్లాస్టింగ్ జరుగుతుంది దీంతో. చేయుచున్న శబ్దానికి మరియు దాని నుండి వెలువడే దుర్వాసనకు ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని క్రషర్ బ్లాస్టింగ్ చేసే యజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక ఎమ్మార్వో అజాం అలీ గారికి మరియు స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ఎమ్మార్వో గారికి స్థానిక సిఐ గారికి వినతి పత్రం అందజేసినట్లు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిప్పల శ్రీనాథ్ మరియు గ్రామస్తులు రాజేష్ ప్రవీణ్ నరేష్ తోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు అని తెలిపారు.

# అగ్ని వీర్ ఉద్యోగాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.

**-జనవరి 7 నుండి 27 వరకు దరఖాస్తు చేసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి, డిసెంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-**

త్రివిధ దళాలలో అగ్నివీర్ ఉద్యోగాలకు జిల్లాలోని నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్ని వీరు ఉద్యోగాలకు 2005 జనవరి 1 నుండి 2008 జూలై 1వ తేదీ మధ్యలో జన్మించిన వారు అర్హులన్నారు. స్త్రీ/ పురుషులు అవివాహితులై ఉండాలి. జనవరి ఒకటో తేదీ నుండి జనవరి 27వ తేదీ వరకు అగ్ని వీర్ ఉద్యోగాలకు ఆన్లైన్లో చేసుకోవాలని కలెక్టర్ కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్లైన్లో మార్చి 22వ తేదీ నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు, ఆన్లైన్ దరఖాస్తులకు https://agnipathvayu.cdca.in/.వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




# మియాపూర్ కల్వర్ టెంపుల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ కల్వరి టెంపుల్ లో ఘనంగా వేడుకలు నిర్వహించిన సతీష్ కుమార్. క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ క్రిస్మస్. యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారు. ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనది. యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణారస మూర్తిగా, దయామూర్తిగా భావించి నిత్యం ప్రార్థనలు చేస్తున్నారు భక్త జనులు.ఆ కాలంలో అంటే రెండు వేల సంవత్సరాల కిందట రోమా సామ్రాజ్యాన్ని ఆగస్టస్ సీజర్ అనే చక్రవర్తి పరిపాలిస్తున్నాడు. ఆయన తన రాజ్యంలో ఎంత మంది ప్రజలు ఉన్నారో లెక్క వేయించాలనుకున్నాడు.అందుకు వీలుగా ప్రజలందరు ఎవరి స్వగ్రామాలకు వాళ్ళు డిసెంబరు 25 తేదీలోగా వెళ్ళాలని ఆజ్ఞాపించాడు.అప్పుడు ' నజరేతు ' అనే పట్టణంలో మేరీ, జోసఫ్ అనే వాళ్ళు నివసిస్తున్నారు. మేరీకి జోసెఫ్తో పెళ్ళికుదిరింది. ఇదిలా ఉండగా ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కనబడి 'ఓ మేరీ! నీవు దేవుని వలన అనుగ్రహం పొందావు. నీవు కన్యగానే గర్భవతివి అవుతావు. నీవు ఒక కుమారుని కంటావు. అతనికి 'యేసు' అని పేరు పెట్టు. అతడు దేవుని కుమారుడు' అని చెప్పాడు. యేసు అంటే రక్షకుడు అని అర్థం. మేరీ గర్భవతి అయింది.ఇది తెలిసి జోసెఫ్ ఆమెను పెండ్లాడరాదని, విడిచి పెట్టాలని ఆలోచించసాగాడు. అయితే ఒక రాత్రి కలలో అతనికి దేవదూత కనపడి' మేరీని నీవు విడనాడవద్దు. ఆమె భగవంతుని వరం వలన గర్భవతి అయింది. ఆమెకు పుట్టే కొడుకు దేవుని కుమారుడు. తన్ను నమ్మిన ప్రజలందరిని వాళ్ళ పాపాల నుండి రక్షిస్తాడు.' అని చెప్పాడు. జోసఫ్ న్యాయవంతుడు భక్తుడు. కనుక మేరీని ప్రేమతో ఆదరించాడు.జోసఫ్ స్వగ్రామం బెత్లేహేం. అందుచేత వాళ్ళు రాజాజ్ఞను అనుసరించి బెత్లేహేముకు బయలుదేరారు. తీరా వాళ్ళు బెత్లేహేము చేరుకునే సరికి వాళ్ళక్కడ ఉండటానికి వసతి దొరకలేదు. చివరకు ఒక సత్రపు యజమాని తన పశువుల పాకలో ఉండనిచ్చాడు. అక్కడే మేరీ ఒక శిశువును ప్రసవించింది.ఆ రాత్రి ఆ ఊరికి ప్రక్కనున్న పొలాల్లో కొందరు పశువుల కాపరులు తమ గొర్రెల మందలను కాపలా కాస్తున్నారు. అప్పుడు ఒక దేవదూత ఆకాశం నుంచి వారి ముందుకు దిగి వచ్చాడు. ఆ దూత చుట్టూ ఉన్న వెలుగుకు గొర్రెలకాపరులు భయపడ్డారు. దేవదూత వాళ్ళతో, భయపడకండి. ఇదిగో మీకొక సంతోషకరమైన శుభవార్త. ఇవ్వాళ బెత్లెహేములోని ఒక పశువులపాకలో, లోక రక్షకుడు పుట్టాడు. ఆయనే అందరికీ ప్రభువు. ఒక పసికందు పొత్తిగుడ్డల్లో చుట్టబడి, పశువుల తొట్టిలో పండుకొని ఉంటాడు. ఇదే మీకు ఆనవాలు. అతడే లోకరక్షకుడు అని చెప్పాడు.దేవదూత ఇలా చెబుతుండగా పొలమంతా ఆకాశం నుండి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది. వాళ్ళంతా దేవునికి స్తుతి గీతాలు పాడి మాయమైనారు. గొర్రెల కాపరులు హుటాహుటిన వెళ్ళి దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు. అక్కడ పశువుల తొట్టిలో పడుకొని ఉన్న శిశువును, మేరీ, జోసెఫ్ లను చూశారు.వారు తాము చూచింది, దేవదూత తమకు చెప్పింది అందరికి తెలియజేశారు. అలా రెండు వేల సంవత్సరాల క్రిందట డిసెంబరు 24వ తేదీ అర్ధరాత్రి యేసు క్రీస్తు జన్మించాడు. అందుచేత ఆ మరునాడు అంటే డిసెంబరు 25వ తేదీ క్రిస్మస్ పండుగను అందరూ ఆనందోత్సాహాల మధ్య వేడుకగా జరుపుకుంటారు. మరి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.



# కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ వెంటనే రాజీనామా చేయాలి





**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి**

**ప్రజా జ్యోతి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 23**

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ద్వారా మాట్లాడుతూ అంబేద్కర్ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా ఎ.ఎ అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల క్రిష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గణేష్, పందరి రావు, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఇరుగు రాధాక్రిష్ణ ,జెస్సీ పల్, ప్రేమ్ సాగర్, శ్రీశైలం యాదవ్, పుల్లెం రాజు, సంపంగి వెంకటేష్, షఫీ, భాస్కర్ రెడ్డి, రాజు చారి, పద్మ రావు, శ్రీనివాస్ గుప్తా, సురేందర్ రెడ్డి, అజయ్, గఫ్ఫార్, రవీందర్ నాయక్, అజీమ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని కుంట్లూరు ప్రభుత్వ బడిపంతుళ్లు



-యధా రాజా తథా ప్రజా అనే చందంగా విద్యార్థులు

-ప్రభుత్వ బడులపై కొరవడుతున్న విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ

-మసకబారుతున్న ప్రభుత్వ బడుల ప్రతిష్ట

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)

కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ బడులను అన్ని వసతులతో తీర్చిదిద్దుతామని తెలంగాణ ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తున్న అది ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది సమయం యొక్క విలువను విద్యార్థులకు తెలియజేయవలసిన పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలనను పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులతో ఉదయం పూట నిర్వహించే ప్రేయర్ సమయానికి కనీసం ఐదు నిమిషాల ముందుగా పాఠశాలకు చేరుకోవలసిన సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావడం లేదు.నిత్యం ఒకరు లేదా ఇద్దరు



ఉపాధ్యాయులతో ప్రేయర్ ముగించుకొని విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళుతున్నారు. ఇంతే కాకుండా ఒకవైపు ప్రేయర్ నిర్వహిస్తుండగా స్కూల్ ఉపాధ్యాయులే లేనప్పుడు మేము వెళ్లకపోతే ఏమవుతుందిలే అనే నిర్లక్ష్యంతో విద్యార్థులు స్కూల్ గేటు బయట రోడ్డుపై గెంతుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఉదయం ప్రేయర్ సమయానికి స్కూలు ఉపాధ్యాయులు హాజరు అవుతున్నారా? సాయంత్రం స్కూల్ ముగిసే సమయం వరకు ఉంటున్నారా? క్లాసుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందుతుందా, మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం,ప్రభుత్వ బడుల్లో అన్ని సౌకర్యాలు ఉంటాయని భావించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే అందుకు భిన్నంగా ఇక్కడ పరిస్థితులు ఉన్నాయని,విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట మసకబారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న పట్టించుకోరా గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు భగత్ సింగ్ నగర్ ప్రజలు ఆందోళన



ప్రజా జ్యోతి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం డిసెంబర్ 23

గత కొన్ని రోజులుగా 128 – చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని దోబీ ఘాట్ వద్ద గల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు కబ్జా చేస్తుండగా, అధికారులు మాత్రం ఆ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడంపై భగత్ సింగ్ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈరోజు కుత్బుల్లాపూర్ లోని గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భగత్ సింగ్ నగర్ లోని దోభీఘాట్ వద్ద గట కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ దాదాపు 16 రూములను నిర్మించి ఫ్లాట్ కి 50 లక్షల చొప్పున వసూలుచేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ కబ్జా విషయంపై అటు ఎమ్మార్వో అధికారులకు, ఇటు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతోనే ఈ ధర్నాకు దిగాము. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి. ఈ ధర్నా కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.







# ఆశా వర్కర్స్ రూ.18వేలు ఇవ్వాలని అసెంబ్లీలో చర్చించాలని వాల్ పోస్టర్ విడుదల...

– సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్





బాలానగర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :

పారిశ్రామిక వాడలోని బాలానగర్ మండలంలో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్స్ ల సమస్యలను పరిష్కరించాలని నడుస్తున్న బస్ జాతా పోస్టర్ లను ఆశా వర్కర్లు సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలులు అనిత, సబియాలు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు రూ.18లు ఇవ్వాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఆశా వర్కర్స్ రూ. 26లు ఇస్తామని హామీ ఇచ్చారని, కాగా ఇచ్చిన హామీని పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్స్ ల సమస్యలకు జీతాల పెంపు కోసం కనీసం రూ.18లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఆశా వర్కర్స్ బస్ జాతను జయప్రదం చేయాలని, ఆశా కార్యకర్తలకు ఫిక్స్ డు వేతనం రూ.18గా నిర్ణయించి అమలు చేయాలని, పీఎఫ్, ఈయస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్, బెనిఫిట్స్ వంటి సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో బస్సు జాతాను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చడం కోసం క్షేత్రస్థాయిలో విస్తృత సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదన్నారు. అదేవిధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం లకు బడ్జెట్ కేటాయించాలన్నారు. ఆశా వర్కర్స్ ల శ్రమను దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా లాంటి సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడిన ఆశా వర్కర్లకు కనీస వేతన రూ.18 వేలు ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కు ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 31 న చలో ఇందిరా పార్క్ వద్ద బస్ జాతా ముగింపు సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిత, సబియా, మంజుల, లలిత, సోమలతల, మారుత, అఫ్రీన్, రుక్మిణి, లక్ష్మీ, రేణుక, భాగ్యలక్ష్మి, రవళి, దీప్తి, నజీమా తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...




బాలానగర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :

సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెమీ-క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో పోలీస్ స్టేషన్ లో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక పాత్రికేయుడు రవి కుమార్ ఆధ్వర్యంలో ఎలిమ్ ఏం.బి. చర్చ్ యూత్ సహకారంతో నిర్వహించిన వేడుకల్లో బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు, డిఐ నాగి రెడ్డి, పాస్టర్లు రేవ్. జి.కె. ప్రసాద్, రేవ్. కె. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. క్రిస్టమస్ భాగంగా రేవ్. జి.కె. ప్రసాద్ మాట్లాడుతూ భూలోకమునకు యేసు క్రీస్తు పుట్టుక, లోక మానవాలికి కలిగే ఆనందం గూర్చి యేసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి వివరించారు. యేసుక్రీస్తును జననం గూర్చి ఆరాధిస్తూ ప్రార్థనలు, గీతాలాపనలు చేశారు. తదుపరి రేవ్. కె. శ్రీనివాస్ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు క్రిస్టమస్ కేక్‌ను బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు, రేవ్. జికె ప్రసాద్, రేవ్. కె. శ్రీనివాస్ తో కలిసి కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు తెలిపిన ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. బాలానగర్ పోలీస్ కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆనందకరమైన సందర్భాన్ని జరుపుకోవడం, సఖ్యత పండుగ స్ఫూర్తిని బలోపేతం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐ. బి. నాగిరెడ్డి, ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సుభాష్, సరళ, సరితా రెడ్డి, ఏఎస్ఐలు ఆంజనేయులు, నర్సింహులు, ఇతర సిబ్బంది ఎలిమ్ ఏం.బి. చర్చ్ యూత్ పరంజ్యోతి, పృథ్వీ రాజ్, అనుదీప్, సందీప్, రాహుల్, జోయెల్, బన్నీ సెమీ-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ సీఎండీని కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



నందిగామ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):

షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ సోమవారం హైదరాబాద్ రాష్ట్ర విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో టీజీఎస్‌పీడీసీఎల్ చైర్మన్ మరియు మెనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ముషరఫ్ అలీ ఫరూకీని కలిసి షాద్ నగర్ నియోజక వర్గంలో పలు విద్యుత్ సమస్యలపై, ఎలక్ట్రిసిటీ సిబ్బంది కొరత, నూతన సబ్‌స్టేషన్ ఏర్పాట్లపై, బడ్జెట్ కేటాయింపుల పై చర్చించారు. అతి త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని సీఎండీ, తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి





-ప్రజావాణి అర్జీలు 68

-జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు

సంగారెడ్డి, డిసెంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు , అర్జీలు , ప్రజా వినతులను , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,(స్థానిక సమస్థలు ), డి పి ఓ సాయిబాబా, డి ఆర్ ఓ పద్మజ రాణి గార్ల తో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 68 దరఖాస్తులు రాగా, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా



ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈ సందర్భంగా ,క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు . ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యావ్యవస్థ కు దీటుగా అంగన్వాడి కేంద్రాలు




-తరంగణి మేళాలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు/ప్రజాజ్యోతి (డిసెంబర్23)

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలు పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యారంగంలో మెలుకువలు నేర్పిస్తున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ మరియు అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి ఉపాధ్యాయుల కోసం పటాన్ చెరు పట్టణంలోని అంగన్వాడి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్య తరంగణి టీచర్స్ మేలాలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఏర్పాటు చేసిన నృత్య రూపకాలు, కథలు చెప్పడం, అక్షరాస్యత కృత్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ శిశు విద్యార్థులకు ప్రాథమిక విద్యను అందించడంతోపాటు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సేవలు అందించడంలో అంగన్ వాడి లో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం తరంగిణి కార్యక్రమం పేరుతో అంగన్ వాడి ఉపాధ్యాయులకు నూతన విద్యా విధానం మేలుకువలు నేర్పించడంలో అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఐసిడిఎస్ జిల్లా అధికారి లలిత కుమారి, సీడీపీవోలు జైరామ్ నాయక్, చంద్రకళ, సూపర్ వైజర్ లు అంగన్ వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణ వాది, బహు బాషా కోవిదుడు, భారతదేశ ఆర్థిక రంగాన్ని కొత్త ఒరవడులు సృష్టించింది పివి నరసింహారావు...



-రాష్ట్ర ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా, అనేక మంత్రిత్వ శాఖలు నిర్వహించిన బహుముఖ ప్రజ్ఞాశాలి పి.వి. సేవలు చిరస్మరణీయం...

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

భారత రత్న, ఆర్థిక సంస్కరణల పితామహుడు, రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహా రావు 20 వ వర్ధంతి సందర్భంగా నెక్లస్ రోడ్ లోని పి.వి. జ్ఞాన భూమి వద్ద ఘనంగా నివాళులు అర్పించి, మీడియా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివ భట్టి విక్రమార్క , వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పి.వి. ప్రభాకర్ రావు, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతదేశ తెలుగు ప్రజలు గర్వించదగ్గ నాయకుడు పి.వీ నరసింహారావు, తెలంగాణ పల్లె నుంచి దేశ ప్రధానిగా అంచెలంచెలుగా ఆయన ఎదిగిన తీరు ఆదర్శనీయమని, దేశానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవి అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా పీ.వీ నరసింహారావు సేవలందించడం మనందరికీ గర్వకారణమని, ఆయన రక్షణ, విదేశాంగ, హెూంశాఖా మంత్రిగా, ముఖ్యమంత్రిగా, బహు బాషా వేత్తగా, రచయితగా, న్యాయ శాస్త్ర కోవిదులు, అపర చాణక్యుడిగా పేరొందారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకొని, భారత ఆర్థిక సంస్కరణలకు పితామహుడిగా పేరొందిన మేధావి అని, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి చట్టాన్ని, భూ సంస్కరణలు అమలు చేసి మిగులు భూములు పంచిన ఘనత పీవీ గారిదేనని, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా గురుకుల పాఠశాలలు విద్యారంగానికి ఎనలేని సేవలు అందించి, విద్య వ్యవస్థ పటిష్ట పరిచి ఇంత ఉన్నత స్థాయికి రావడానికి ప్రధాన కారణం ఆయనేనని, పీవీ కీర్తిని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఆయన ఆలోచన విధానాలు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు ఉపయోగపడుతాయని అన్నారు.

# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు చేయాలి..




-ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర

-ట్రపస, ఆద్య అకాడమీ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ...

**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

చెడు వ్యసనాల వైపు పరుగులు తీయకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలను సాగించాలని ప్రముఖ సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర విద్యార్థులను కోరారు. తెలంగాణ గుర్తింపు పొందిన అపర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్, చింతల్‌లోని శ్రీ ఆద్య అకాడమీలు సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. సోమవారం గాజులరామారంలోని ఎస్‌జి కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరారంకాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, మండల విద్యాధికారి జెమిని కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల పలు అంశాలపై అవగాహన కల్పించారు. 55 పాఠశాలలకు చెందిన సుమారు 2200 మంది పదవతరగతి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, సైనికులు, రైతులను మాత్రమే నిజమై హీరోలుగా గుర్తించి గౌరవించాలన్నారు. సినిమాలలో నటించే హిరోలను తమ జీవితాలకు ఆదర్శంగా తీసుకోవద్దని సూచించారు. చెడువ్యసనాలకు లోనుకాకుండా ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. పదవతరగతి, ఇంటర్మిడియెట్ కలిపి మూడు సంవత్సరాలు కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే ఇక జీవితంలో మిమ్మల్ని ఎవరూ ఆపలేరన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ మత్తుపానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. తరగతిలో ఉత్తమ విద్యార్థి అంటే అందరికి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడమే కాదనీ, అన్ని కోణాల్లో విశ్లేషించుకునే శక్తిని పెంపొందించుకున్నవారే ఉత్తములని తెలిపారు. లక్ష్యాన్ని నిర్ధారించుకొని దానిని సాధించుకునేందుకు ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని నిర్వాహకులను అభినందించారు. కుత్బుల్లాపూర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించి మేడ్చల్ జిల్లాలోనే ఆదర్శవంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు బిర్రు ఆంజనేయులు, శ్రీ ఆద్య అకాడమీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి, ట్రపస చైర్మన్ కోల వెంకటేశ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధానకార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్ లతో పాటు కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతికేలా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇచ్చిన మహానేత, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ .



**ప్రజా జ్యోతి ప్రతినిధి మేడ్చల్ జిల్లా డిసెంబర్ 23**

ఈరోజు దుందిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం నుండి సికింద్రాబాద్ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చి ఆత్మగౌరవంతో జీవించేలా చేసిన మహానేత బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు అని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్మించినటువంటి ఇరుకు ఇరుకు ఇళ్లను కాకుండా విశాలవంతమైన ఇళ్లను నిర్మించి ఇచ్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు. నిరుపేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంగా ఇప్పటికే కుత్బుల్లాపూర్ లోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యుత్, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, బస్సు సదుపాయం వంటి వసతులు కల్పించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని, త్వరలోనే అన్ని మౌలిక వసతులు పూర్తిచేస్తామన్నారు. అనంతరం బస్సులో నాయకులు, ప్రయాణికులతో కలిసి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, ఆనంద్ కుమార్, బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బౌరంపేట పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, బిఆర్ఎస్ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామంలో పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి శ్రీమతి బేగరి లక్ష్మి, వెంకటయ్య దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సుల తో అందరూ బాగుండాలని గ్రామం సల్లగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బేగరి అరుణ్ కుమార్, అల్లి దేవేందర్, ఎగిరే శ్రీశైలం, జంగయ్య గౌడ్, రాజు, పాండు, చంద్రయ్య, బక్కయ్య, యాదయ్య, నర్సింలు, శ్రీనివాస్, నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## హరిహరసుతుడు "అయ్యప్ప స్వామి వారి సేవ"లో ఆత్మీయ నాయకులు, కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కెపి.వివేకానంద్ గార.



**ప్రజా ప్రజా జ్యోతి ప్రతినిధి మేడ్చల్ ప్రతినిధి డిసెంబర్ 23**
ఈరోజు 132- జీడిమెట్ల డివిజన్ రామరాజు నగర్ నందు రెడ్డి కృష్ణకాంత్ రెడ్డి (కన్నా) ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్ప స్వామిని కొలవడం ద్వారా ఈతిబాధలు తొలగి అష్టైశ్వర్యాలు, కార్యసిద్ధి లభిస్తుందన్నారు. ఈ పూజ కార్యక్రమంలో రామరాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లికొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా జ్యోతి ప్రతినిధి డిసెంబర్ 23**
ఈరోజు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు సందర్శించారు. ఈ సంధర్బంగా విద్యార్థులు స్కూల్ లో త్రాగునీటి సౌకర్యం సరిగా లేదని, ప్లే గ్రౌండ్, కిచెన్ ను అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని ఎన్నో ప్రభుత్వ పాఠశాలలను పరిచామని, పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనిస్కూల్ లో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు వినోద్, రవీందర్, సువర్ణ, చింతల దేవేందర్ యాదవ్, నాయకులు ప్రవీణ్ రావు, పాఠశాల హెచ్ఎం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలు అందించండి



**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలి**
**-షాద్ నగర్ నియోజకవర్గ విద్యుత్ శాఖ సమీక్షా సమావేశం**

**నందిగామ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**
షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలకు ఇలాంటి విద్యుత్ అసౌకర్యాలు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు సత్వర చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. సోమవారం షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, షాద్ నగర్ ఏడి సత్యనారాయణ, కొత్తూరు ఏడి రవీందర్, ఏఈలు రమేష్ గౌడ్, శ్రీధర్, ఈశ్వర్, వినోద్, షణ్ముఖ రెడ్డి, రవికుమార్ తదితర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఆరు మండలాలు ఆయా గ్రామాలలో విద్యుత్ సౌకర్యాలు సమంజసంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ మెటీరియల్ కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు అందించాలని రాయబోయే వ్యవసాయ సీజన్ లో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని సరిచేయాలని కోరారు. ముఖ్యంగా లో వోల్టేజ్ సమస్య ఉంటే దానిని అధిగమించాలని తెలిపారు. పట్టణాలు పల్లెలు ఏ ప్రాంతాల్లోనైనా విద్యుత్తు కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యుత్ శాఖలో 136 మంది సిబ్బంది అవసరం ఉందని అయితే 52 మంది మాత్రమే సిబ్బంది ఉన్నారని మిగతా స్థానాల్లో సిబ్బంది భర్తీకు కృషి చేయాలని విద్యుత్ అధికారులు ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహా సభలను జయప్రదం చేయండి



- టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్బర్
- మండల విద్యాధికారి పురం దాస్ తో కలిసి రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):

రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహా సభలను జయప్రదం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్బర్ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలో సోమవారం మండల విద్యాధికారి పురం దాస్ తో కలిసి రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డిసెంబర్ 28,29,30 తేదీలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను నల్లగొండ కోణీఓ లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి అందరికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. పిఆర్సిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలని కోరారు. ఈ అంశాల పట్ల రాష్ట్ర ప్రతినిధుల సభలో తాము తీర్మానం ప్రవేశపెట్టి ప్రభుత్వం పై ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి తీసుకోవలసిన చర్యలపైన ఈ మహాసభలలో చర్చ జరుగుతుందని తెలియజేశారు. నూతన జాతీయ విద్యా విధానం యొక్క తీరుతెన్నులు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడంలో ఉపాధ్యాయుల యొక్క పాత్రను వక్తలు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పడాల ప్రవీణ్, కనిగే నర్సింలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిరణ్ మహేందర్ రెడ్డి, సి పి ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్, ఉపాధ్యాయులు రాములు, ఉమా మహేశ్వర్, అమర్ చంద్, రవి, అర్చన, స్వాతి, వసీం రుమానా, తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





ప్రజా జ్యోతి మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23

గత కొంతకాలం స్వల్ప రోడ్డు ప్రమాదానికి గురై అనారోగ్యంతో ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్న సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ ను ఈరోజు వారి నివాసంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ గారిని పరామర్శించిన వారిలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు బలరాం రెడ్డి, గుబ్బాల లక్ష్మీనారాయణ, దుర్గారావు, ఇస్మాయిల్, సత్యనారాయణ రెడ్డి, ధనరాజ్ బాటి, దుబాయ్ శ్రీను, బిఆర్ఎస్ జగన్, కిషోర్, పోచయ్య, శౌతం రాయ్, డాక్టర్. ప్రభు లింగం తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిలో యువతరం భాగస్తులు కావాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్









ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం డిసెంబర్ 23

ఈరోజు 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ అంబేద్కర్ నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ.... ముందుగా నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలని, కాలనీ అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతోపాటు యువకుల పాత్ర ఎంతో కీలకమని, అభివృద్ధిలో యువతరం అభివృద్ధి భాగస్వాములైతేనే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంబేద్కర్ నగర్ కాలనీ అభివృద్ధికి గతంలో ఎన్నో నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రాబోయే రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు సారా శివకుమార్ గౌడ్ (దిలీప్), ప్రధాన కార్యదర్శి కురుమ రాజేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు నరేష్, సయ్యద్ అన్వర్, నరసింహ చారి, అంబా రాజు, కిష్టయ్య గౌడ్, రాజు, నాగభూషణం, నాగేష్, వైకుంఠం, పొన్నాల శ్రీకాంత్, వెంకటేష్ గౌడ్, సయ్యద్ అహ్మద్, కలెం శ్రీకాంత్ గౌడ్, తులసి బాయ్, సంధ్య, పుష్ప, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ భూములు కాపాడండి

- జిన్నారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తుల ధర్నా



పటాన్ చెరు/ప్రజాజ్యోతి (డిసెంబర్23)

జిన్నారం మండల కేంద్రం లో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1లో వెంటనే ఎ డి సర్వేహార్ ద్వారా సర్వే నిర్వహించి వెంటనే హద్దులు నిర్వహించాలని డిమాండ్ చేస్తు, జిన్నారం గ్రామస్తులు జిన్నారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు బడా బాబులు.అధికారుల సహాయం తో పనికట్టు ప్రభుత్వ భూముల ను కబ్జా చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పలుమార్లు తహశీల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశామని కలెక్టర్ తక్షణమే ప్రభుత్వ భూమి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని ఆదేశించిన, కిందిస్థాయి అధికారులు స్పందించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి,రాజేందర్ రెడ్డి, మహేందర్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,సుధాకర్,వెంకటేష్ గౌడ్దితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



ప్రజా జ్యోతి కూకట్పల్లి నియోజకవర్గం 23 డిసెంబర్

కూకట్ నియోజకవర్గంలోని బాలాజీ నగర్ 115 డివిజన్ ఆంజనేయ నగర్ లో మరనాత చర్చి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మిని క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, అనంతరం రవిసింగ్ మాట్లాడుతూ మరనాత చర్చి పాస్టర్లకు మరియు క్రైస్తవులకు రాష్ట్రంలో వున క్రైస్తవులు సోదరీ సోదరీమణుల అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. కార్యక్రమంలో పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.ం

## రంగా రెడ్డి జిల్లాస్థాయిలో సీఎం కప్ 2024 విజేతలుగా నిలిచిన విద్యార్థులు

-విద్యార్థులను అభినందించిన స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



కేశంపేట డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రంగారెడ్డి జిల్లా సీఎం కప్ జిల్లాస్థాయి పరుగు పందెంలో అక్షిత 1500 మీటర్ల పరుగు పందెంలో గెలుపొందగా వర్షిత 800 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానంలో నిహారిక 600 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానంలో గెలుపొందారు గెలుపొందిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులను శాలువులతో సన్మానించి వారికి బహుమతులు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగములో నే కాకుండా క్రీడారంగంలో కూడా రాణించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజారత్నం ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి మండల విద్యాధికారి చంద్రశేఖర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం ఆనంద్ బాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ వెంటనే రాజీనామా చేయాలి



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి )

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ద్వారా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా ఎ.ఎ అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్ముని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల క్రిష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్న శ్రీధర్ రెడ్డి, గణేష్, పండరి రావు, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఇరుగు రాధాక్రిష్ణ ,జేస్సీ పల్, ప్రేమ్ సాగర్, శ్రీశైలం యాదవ్, పుల్లెం రాజు, సంపంగి వెంకటేష్, షఫీ, భాస్కర్ రెడ్డి, రాజు చారి, పద్మ రావు, శ్రీనివాస్ గుప్తా, సురేందర్ రెడ్డి, అజయ్, గఫ్ఫార్, రవీందర్ నాయక్, అజీమ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి




-సూపర్ మ్యాక్స్ కార్మికుల ఆవేదన..

-మీకు అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి )

జీడిమెట్ల పారిశ్రామికవాడలోని అతి పెద్దదైన సూపర్ మ్యాక్స్ కంపెనీ కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉండి న్యాయం చేస్తానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ భరోసా ఇచ్చారు.ఆదివారం గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్మికులు ఆయనను కలిసి వారు పడుతున్న కష్టాలను బాధతో వివరించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ పరిశ్రమలో 1050 మంది కార్మికులు పని చేస్తారని గత రెండున్నర సంవత్సరాల నుండి తమకు రావలసిన జీతాలు మరియు బకాయిలను యాజమాన్యం చెల్లించడం లేదని తినడానికి తిండిలేక,పిల్లల చదువుల ఫీజులు కట్టలేక,అనారోగ్యం కారణంగా మందులకు డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మానసికంగా కృంగిపోయి మనోవేదనతో పదుల సంఖ్యలో కార్మికులు చనిపోయారని ఇంకా చాలా మంది అనారోగ్యంతో మానసికంగా బాధపడుతున్నారని,సమస్య త్వరగా పరిష్కారం అవ్వని పరిస్థితుల్లో ఇక ఆత్మహత్యలే పరిష్కారమని కన్నీటి పర్యంతం అవుతూ వారి ఆవేదనను వ్యక్తం చేశారు.పీఎఫ్ (ప్రావిడెంట్ ఫండ్) తీసుకోవాడానికి(విత్ డ్రా) వీలులేక,అంతరాయం వల్ల మరొక పరిశ్రమలో ఉద్యోగం చేరలేకపోవడం వల్ల మా కుటుంబాలు రోడ్డు పాలయ్యాయని దీనంగా పరిస్థితిని కూన శ్రీశైలం గౌడ్ తో చెప్పుకున్నారు.గత బీ.ఆర్.ఎస్.ప్రభుత్వం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా తమకు ఎటువంటి న్యాయం చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వమైన తమ కార్మికుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని చేతులు జోడించి వేడుకున్నారు.దీంతో సహృదయంతో స్పందించిన ఆయన మాట్లాడుతూ త్వరలో కార్మికులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిపించి మీ సమస్యలకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.యాజమాన్యం పై ఒత్తిడి పెంచి వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తానని మనోధైర్యం చెప్పారు.కలిసిన వారిలో కార్మిక సంఘం నాయకులు భరద్వాజ్,రామచంద్ర రెడ్డి,గోపాల్ రెడ్డి,రవి కుమార్,రఘుపతి రెడ్డి,జనార్ధన్,దయాకర్, సూర్యనారాయణ సి. హెచ్.శ్రీనివాస్,గణనాథ్,మమ్మి శ్రీను,శ్రీధర్ గౌడ్,రాజు,కవిత,వీర్ల వెంకటేశ్వర్లు,దస్తగిరి,అక్బర్ షరీఫ్ తదితరులు ఉన్నారు..

## మాదాపూర్ శిల్పారామంల ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):



శిల్పారామం మాదాపూర్ లో ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా వివిధ రాష్ట్రాలనుండి విచ్చేసిన చేనేత కళాకారులూ సందర్శకులకు ఉదయం 10 .30 నుండి రాత్రి 8 .00 వరకు అందుబాటులో ఉంటారు.సోమవారం కథక్ భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.డాక్టర్ సాయి జీవన తన బృందం చే గణేష్ వందన, సరస్వతి వందన, అభినయ్ గీత్,దుర్గ స్తుతి, తరణ, తిల్లాన అంశాలను ప్రదర్శించారు.వైష్ణవి, నెహ్యాల్,కిషన్, శ్వేతా రావు లు ప్రదర్శించారు.త్రైలోక్య ఆర్ట్స్అసోసియేషన్ గురు శ్రీమతి ఇందిరా పరాశరం శిష్యులు వందనం,కొలువైతివారంగా సాయి,బృందావన, వేడెలారా, శ్రీమాత, మరకత మణిమయ అంశాలను సాహితి,శ్రీహిత,శివాని,చార్వి, గీతికా, శ్రియ, దర్శిని,కావ్య తనిష్క లు చక్కని అభినయం తో ప్రదర్శించి మెప్పించారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం పుల్కల్ మండలం అంబేద్కర్ సంఘం సభ్యుల డిమాండ్





**-మంత్రి పదవికి రాజీనామా చేయాలి**

**-ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలి**

**-తెలంగాణ దళిత ఎమ్మెల్యేలు అమిత్య వ్యాఖ్యలపై కార్యాచరణ ప్రకటించాలి**

ప్రజా జ్యోతి డిసెంబర్23

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ బస్వాపూర్ మాడల్ స్కూల్ చౌరస్తా దగ్గర పార్లమెంట్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బగ్గుమన్న మండల అంబేద్కర్ సంఘం సభ్యులు అమిత్ షా దిష్టిబొమ్మను దాహనం చేస్తూ వెంటనే కేంద్ర హోం శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి ఈ విషయంపై మౌనం విడాలని ఇప్పటివరకు కేంద్ర మంత్రివర్గం ఎవరు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించలేదని దీనిపై దేశవ్యాప్తంగా దళిత సంఘాలు అంబేద్కర్ వాదులందరూ ఉద్యమించవలసిన అవసరం ఉందని తెలిపారు. అమిత్ షా క్షమాపణలు చేసి రాజీనామా చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ వాదులందరినీ ఏకం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సభ్యులు తలారి అంజయ్య. మ్యాతరి పోచయ్య. మేతర శ్రీను మధుసూదన్ శ్యాంసుందర్. కరుణాకర్ లడ్డు రజిని శ్రీకాంత్ వినయ్. మధు నిఖిల్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం మరియు శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వార్ల ఆధ్వర్యంలో నిర్వహించినరు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి )



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం మరియు శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వార్ల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ వేణుగోపాల స్వామి వారి పుష్కరిణి (కోనేరు) పునరుద్ధరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కెపి.విశాల్ గౌడ్ . ఈ సందర్భంగా విశాల్ గారు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం చాలా పురాతన మైనదన్నారు, సుమారు 150 సంవత్సరాల క్రితం ఠాకూర్ రాజేందర్ సింగ్ పూర్వీకులచే నిర్మించబడిందన్నారు. జీవనది ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు, గతంలో ఎలాగైతే వారు హైదరాబాదును గాని,ఇతర జిల్లాలను గాని, తెలంగాణ రాష్ట్రం గాని,ఆంధ్ర రాష్ట్రం గాని, అన్ని ప్రాంతాలలో ఉన్న జీవ నదులను,ఆలయాలకు సంబంధించిన పుష్కరిణిలు (కోనేరులు) కానివ్వండి, ఇలాంటి వాటన్నిటికీ వారు ముందుకొచ్చి సహకారం అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. మొదలుపెట్టిన పుష్కరిణి ( కోనేరు) పునరుద్ధరణ కార్యక్రమాన్ని, వచ్చే వైకుంఠ ఏకాదశికి ఆవిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ప్రధాన అర్చకులు శ్రీ తిరుమల మధుసూదనాచార్యులు, శ్రీ ఆచార్య తిరుమల కృష్ణ చైతన్య, శ్రీ తిరుమల రామానుజాచార్యులు, జీవనది ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ దుర్గ, జాతీయ అధ్యక్షురాలు మంజులా రాణి, కుత్బుల్లాపూర్ గ్రామస్తులు బూడిద రఘురాములగౌడ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, జిట్టా రామేశ్వర్ రెడ్డి,ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, ఠాకూర్ వీరేందర్ సింగ్,ఠాకూర్ విజయేందర్ సింగ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, కుంట వేణు, గుడ్డి శ్రీనివాస్, ఊరడి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్పీ రోడ్డులో అభివృద్ధి పనులు చేస్తూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**-ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

బాలానగర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని హెచ్పి రోడ్డు గాయత్రి మందిర్ మరియు హెచ్పీ రోడ్డు మెయిన్ రోడ్డులో గల 2 పైపు లైన్లకు రూ.40 లక్షల జీహెచ్ఎంసి నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నూతనంగా నిర్మించిన రోడ్డును స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తూము జగదీష్, కార్పొరేటర్ సతీష్ గౌడ్ డీఈ స్రవంతి ఏఈ రాధాకృష్ణ లతో కలిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ హెచ్పి రోడ్డులో 90% డ్రైనేజీ రోడ్డు వాటర్ పైప్ లైన్ లైన్స్ పనులు పూర్తి చేశామని తెలిపారు. అదే క్రమంలో మిగిలిన 10% కూడా అతి త్వరలో పనులు పూర్తి చేస్తామని, కార్పొరేటర్ సతీష్ గౌడ్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని హెచ్పి రోడ్డు, గాయత్రి మందిరం రోడ్డులో అత్యధికంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా నూతన డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి చేసిన అనంతరం రోడ్డు వేసేయడంతో స్థానిక బస్తీ ప్రజలు కార్పొరేటర్ తో సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానంగా డివిజన్ పరిధిలోని బస్తీలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, తూము నారాయణ, మల్లికార్జున్, శ్రీనివాస్, ఎలిజిబెత్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# డాడీరోడ్ క్యూఆర్ డెక్కల్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మలోనే నూతనంగా ఏర్పాటు చేసిన డాడీరోడ్ క్యూఆర్ డెక్కల్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలు వారి వాహనాలకు సేఫ్టీ కొరకు క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి యాదవ్, ఆనంద్ కుమార్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

# సమస్యలన్నీ పరిష్కరిస్తాం కార్పొరేటర్ కొప్పుల నరసింహ్మ రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శ్రీ షిరిడి సాయి నగర్ కాలనీ వీరన్న గుట్టలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ్మ రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి వీధి వీధినా పర్యటించి కాలనీలో ఉన్న జటిలమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ద ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ఫిట్ చేసిన ఐ మ్యాట్ పోల్స్ కు లైట్లు మరో వారం రోజుల్లో ఫిట్ చేయిస్తానని అదేవిధంగా రామాలయం వద్ద మరియు ఇతర వీధుల్లో కావలసిన స్ట్రీట్ లైట్లు కూడా ఏర్పాటు చేయిస్తానని అన్నారు. రామాలయం దేవాలయం వద్ద నుండి కింది వరకు ఉన్న వీధులలో సి.సి రోడ్డు శాంక్షన్ అయి బడ్జెట్ కు పెండింగ్ లో ఉన్నది అది కూడా మరి కొద్ది రోజుల్లో సిసి రోడ్ నిర్మాణం పూర్తి చేస్తాను అన్నారు. బస్తీ దావకాన వద్ద పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్ లింక్ లైన్ లను మరియు మిగిలి ఉన్న తాగునీటి నాలుగు పైప్ లైన్ కూడా మంజూరు చేయించి పూర్తి చేస్తానని అన్నారు.గత పాలకులు 5 నుండి 8 సంవత్సరాల వరకు వీరన్న గుట్టలో ఉన్న సమస్యలను ఒకటి కూడా పరిష్కరించలేదు కానీ నేను ఎలక్షన్లో ఇచ్చిన హామీ ప్రకారం గా భూగర్భ డ్రైనేజీ,సి.సి రోడ్లు మరయు వీధి వీధికి విద్యుత్తు లైట్లు వీరన్న గుట్టపై ఉన్న ప్రాచీనమైన శివాలయాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరు నూట వీరన్న గుట్ట అనే పేరును వినిపించే విధంగా ముందుకు తీసుకురావడం జరిగిందని. అదేవిధంగా ఇంకా మిగిలి ఉన్న సమస్యలను దశలవారీగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు, కాలనీ మహిళలు,బిజెపి నాయకులు , పాతూరి శ్రీధర్ గౌడ్ సాయి రమేష్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యకు వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం నాయకులు**



**చేవెళ్ల డిసెంబరు 23 (ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని ఆలూరు గ్రామ అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యే యాదయ్యను కోరారు. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... చేవెళ్ల మండలంలోని ఆలూరు గ్రామం ప్రత్యేక మండలంగా ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్లను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిందన్నారు. ఆలూరు చుట్టుపక్కల ఉన్న ఆయా గ్రామాలను కలుపుతూ ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. ఆలూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కసిరే వెంకటేష్, తోట చంద్రశేఖర్, నర్సింలు, ప్రభాకర్ రెడ్డి, అశోక్, నరేందర్, శ్రీనివాస్ గౌడ్, హైమద్, అనంత రాములు, ప్రభాకర్, కుమార్, శ్రీనివాస్, శ్రీశైలం, నరేందర్, నర్సింలు, శేఖర్ యాదిరెడ్డి, షబీర్, మోహన్ సునీల్, మహేష్, నర్సింలు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ చేరుకున్న బాలకృష్ణ గురుస్వామి గోరక్ష మహాపాదయాత్ర



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)**

దేశవాళీ గోవులను ఎద్దును సంరక్షించాలని గో ఉత్పత్తులను వాడి గో ఆధారిత వ్యవసాయం చేసి ఈ మట్టిని మనం నివసిస్తున్న భూమిని పర్యావరణాన్ని కాపాడి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా జీవించే విధంగా వైజ్ఞానిక పరంగా గోసంతతి వల్ల కలిగే ప్రయోజనాలు ఊరూరా చాటి చెబుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని అన్ని జాతులు,కులాలు,మతాలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేస్తూ దేశ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గో రక్ష మహాపాదయాత్ర పేరుతో బాలకృష్ణ గురు స్వామి పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్ర సోమవారం సాయంత్రం హయత్ నగర్ కు చేరుకుంది. సోమవారం రాత్రి బాలకృష్ణ గురుస్వామి బృందం హయత్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బస చేయడం జరుగుతుందని, నేడు మధ్యాహ్నం అబ్దుల్లాపూర్ మెట్ లో భోజన కార్యక్రమాలు ముగించుకొని తిరిగి పాదయాత్ర చేపట్టి రాత్రి తూప్రాన్ పేటలో బస చేయడం జరుగుతుందని బృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్,అడ్మిన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి గో రక్ష మహాపాదయాత్ర బృందం వెంట ఉండి పరిస్థితిని సమీక్షించారు.

# విద్యార్థులకు జీవశాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష





**- విజేతలుగా నిలిచిన పలు పాఠశాలల విద్యార్థులు**
**- మండల జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో పరీక్షలు**
**- ఈ నెల 27న సాహెబ్ నగర్ లో జిల్లా స్థాయి పోటీలు**
**- జీవశాస్త్ర ఫోరం మండలం కన్వీనర్ సీతారాం**

**యాచారం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

మండల జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని పాఠశాలల ఎస్ఎస్సి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్ష ప్రశ్న పత్రాలను యాచారం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం నరసింహ ప్రారంభించారు. మూడు విభాగాల్లో ఈ పరీక్షలు నిర్వహించగా ఆయా విభాగాల్లో పలువురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. రెసిడెన్షియల్ విభాగంలో ఎంజెబిటికి చెందిన ఢీ. పావని ప్రథమ స్థానంలో నిలవగా టీజీఎంఎస్ గుణగలకు చెందిన యశస్విని, హుస్నే లబీబా, నిఖిత ద్వితీయ స్థానంలో నిలిచారు. తెలుగు మీడియం విభాగంలో జడ్పీ హైస్కూల్ గుణగలకు చెందిన వైష్ణవి ప్రథమ స్థానం, ద్వితీయ స్థాయిలో అనిల్ కుమార్, ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పీ హైస్కూల్ యాచారంకు చెందిన ఝాన్సీ ప్రథమ స్థానంలో ద్వితీయ స్థానంలో సాయి ప్రణీత్ నిలిచినట్లు ఫోరం కన్వీనర్ సీతారాం తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఈ నెల 27న జడ్పీ హైస్కూల్ సాహెబ్ నగర్ లో జిల్లా స్థాయిలో నిర్వహించనున్న పోటీలో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీదేవి, విజయరాణి, పుష్ప, లక్ష్మతి, సాహితి, ఉదయలు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తి చాలా అవసరం



**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-15 వ జాతీయ చౌక్ బాల్ పోటీలను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నందిగామ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**

క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణం లోని మరియ రాణి స్కూల్ ఆవరణలో తెలంగాణ చౌక్ బాల్ ఫెడరేషన్ ఆదర్యంలో నిర్వహిస్తున్న 15వ జాతీయ చౌక్ బాల్ ఛాంపియన్ పోటీలను ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈతరం విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని ఒలింపిక్ క్రీడగా గుర్తింపు ఉన్న చౌక్ బాల్ పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు క్రీడల పట్ల మంచి క్రీడా స్ఫూర్తి వస్తుందని నిర్వాహకులను అభినందించి, క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ



మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం నేతలు అగ్గనూర్ బస్వ0 ,తిరుపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ ముదిరాజ్, కొమ్ము కృష్ణ, నర్సింహులు, ముబారక్ అలీ ఖాన్, రాజేష్ గౌడ్, సాయి వంశీ, అందే శ్రీకాంత్ ముదిరాజ్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చాలి నరేష్, అక్రమ్, కె కె కృష్ణ, రాహుల్, అనిల్, రవి తేజ, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ శిబిరం

**-నైపుణ్యాల సాధనపై విద్యార్థులకు అవగాహన**

**యాచారం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**



వాయిస్ ఫర్ గర్ల్స్ - బాయ్స్ ఫర్ చేంజ్ సంస్థ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల (శంషాబాద్) యాచారంలో పది రోజులుగా నిర్వహించిన ఫైర్ ఫ్లైస్ శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో 8వ తరగతి విద్యార్థులకు విమర్శనాత్మక ఆలోచన, జీవన నైపుణ్యాలు, ఆంగ్లభాష నైపుణ్యాలపై సామర్థ్యంపై శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో టీచర్లు, లైబ్రేరియన్, ఇతర సిబ్బంది మాట్లాడారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు సాధించిన నైపుణ్యాల ద్వారా వారి భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు సమూహ చర్చలు, ప్రజెంటేషన్, సృజనాత్మక ప్రాజెక్టుల ద్వారా విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యం, మాటలలో స్పష్టత ఇతర జీవన నైపుణ్యాల పట్ల అవగాహనను పెంపొందించుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్. నరేందర కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర నాయక్, సీనియర్ ఫ్యాకల్టి కె. యాదయ్య, వి. వాసవి, సి నరేందర్ పాల్గొన్నారు.

# నక్షత్ర రెస్టారెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి





- కల్తీ బిర్యానీ పెడుతున్నారని అడిగినందుకు కర్రలతో రాడ్లతో దాడి
- నాసిరకం ఆహారం పెడుతున్న నక్షత్ర రెస్టారెంట్లను సీజ్ చేయాలి
- నక్షత్ర రెస్టారెంట్ యజమాని మాణిక్య రావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**చేవెళ్ల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**

ఘనపూర్ గ్రామానికి చెందిన మహేందర్ శంకర్ నాగరాజు సురేష్ బిర్యానీ తినడానికి నక్షత్ర రెస్టారెంట్ కి వెళ్లి బిర్యాని ఆర్డర్ ఇచ్చారు అందులో చికెన్ ముక్కలతో పాటు డిష్ లు తోమే స్క్రబ్బర్ ఇనుప చూవ్వలు బిర్యానీలో వచ్చాయి ఇది ఏంటి అని అడిగితే రెస్టారెంట్ యజమానితో పాటు సిబ్బంది వారిపై కర్రలతో దాడి చేశారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఘనపూర్ గ్రామా నివాసులము అయిన ఎం మహేందర్, శంకర్, నాగరాజు సురేష్, తేదీ 22-12 -2024 ఆదివారం రోజున మధ్యాహ్నం సమయంలో దాదాపు 2: 30 గంటల నిమిషాల సమయంలో కండ్లపల్లి రెవెన్యూ చిట్టెంపల్లి గేటు ఉన్న నక్షత్ర రెస్టారెంట్ కు బిర్యానీ తినడానికి వెళ్ళాము. అనంతరం బిర్యాని తీసుకొని తింటుండగా అందులో డిష్ లు తోమే స్క్రబ్బర్ ఇనుప చూవ్వలు బిర్యానీలో రావడంతో, వీటి విషయంపై మేము నక్షత్ర రెస్టారెంట్ యజమాని, మాణిక్యరావు అలియాస్ మేషక్, కు ఫిర్యాదు చేసాము. కస్టమర్లు ఉన్న సమయంలో మీరు గొడవ చేయకండి మీకు వేరే బిర్యాని పెట్టిస్తాము అని చెప్పారు. మాకు బిర్యాని అవసరం లేదు, బిర్యానీలో ఇనుప చూవ్వలు రాళ్లు చెత్తాచెదారం నాణ్యత లేని భోజనం పెట్టడం కరెక్ట్ కాదని, ఇదివరకు ఎన్నోసార్లు కూడా వచ్చాయని అడిగాము. మేము డబ్బులు ఇస్తున్నాం కదా మంచి బిర్యానీ ఇవ్వండి అని అడిగాము. అప్పుడు వారు మాపై దురుసుగా మాట్లాడుతూ అరే మీరు బిర్యాని తినే ముఖమే నారా మీది, అంటూ, యజమాని ఉప్పరి మాణిక్యరావు



అలియాస్ మేషక్, పనిచేసే సిబ్బంది దాదాపు పది నుంచి 15 మంది మూకుమ్మడిగా మాపై దాడి చేశారు. మేము భయభ్రాంతులకు గురై పరిగెత్తి రోడ్డు దాటి వెళ్లిపోయాము. అయినా వారు మమ్మల్ని వెంబడించి పట్టుకొని కొట్టుకుంటూ రెస్టారెంట్ వద్దకు తీసుకొచ్చి, పనిచేసే సిబ్బంది గరిటెలతో ఇరుప రాడ్లతో కేబుల్ వైర్లతో కర్రలతో దాడి చేశారు. నక్షత్ర రెస్టారెంట్ యజమాని వాళ్ల భార్య సుమతమ్మ చెప్పులతో దాడికి దిగింది. దాడులకు పాల్పడుతూ రెస్టారెంట్ నాసిరకం భోజనం పెడుతూ కస్టమర్లపై దురుసుగా ప్రవర్తిస్తూ దాడులకు దిగుతున్న నక్షత్ర రెస్టారెంట్ పైన చర్యలు తీసుకుని, రెస్టారెంట్ ను సీజ్ చేయగలరని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# భిన్న ప్రాంతాల సంస్కృతులను తెలుసుకోవడమే లక్ష్యం



-ఏడు రోజులు హిమాచల్ లో పర్యటించనున్న తెలంగాణ విద్యార్థుల బృందం



**ఘట్కేసర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన 50 మంది విద్యార్థుల బృందం, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(మానూ)లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం అనంతరం హిమాచల్ ప్రదేశ్‌లోని ఎన్ఐటీ హమీర్పూర్ వైపు తమ ప్రేరణాత్మక ప్రయాణాన్ని ప్రారంభించింది. 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్(ఈబీఎస్బీ)' పథకం కింద యువ సంగం కార్యక్రమం 5వ దశలో భాగంగా జరుగుతోందని భారతదేశ విభిన్న ప్రాంతాల మధ్య ఐక్యతను, పరస్పర అవగాహనను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలంగాణను ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ విద్యార్థులు వివిధ విద్యా విభాగాలకు చెందిన వారు, వారిని ప్రోత్సహించడానికి రూపొందించిన ఈ ఏడురోజుల ప్రయాణం హిమాచల్ ప్రదేశ్‌లోని సాంస్కృతిక విశేషాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, సామాజిక సంబంధాలను తెలుసుకోవడానికి అనూహ్యమైన అవకాశం కల్పిస్తుంది అని, పర్యటన సంప్రదాయం, అభివృద్ధి, పరస్పర సంబంధాలు, సాంకేతికత అనే ఐదు ముఖ్యమైన అంశాలపై ఈ కార్యక్రమం దృష్టి సారిస్తోంది. యువతకు భారతదేశ సంస్కృతి, చరిత్ర, ప్రగతిని ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడం ద్వారా, ఇది ఒక సాంఘిక మేళవింపు కంటే ఎక్కువగా ఉందని ప్రొఫెసర్ ఫజలూర్ రహ్మాన్, మానూ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ అన్నారు. విద్యార్థులను స్థానిక సమాజాలతో మమేకమై వారి అనుభవాల నుంచి నేర్చుకోవాలని సూచించారు, ఈ ప్రయాణం చూసే పర్యటన కాదని, స్వీయ పరివర్తనకై విలువైన అవకాశమని ప్రొఫెసర్ మహ్మద్ ఫరియాద్, మానూ మాస్ కమ్యూనికేషన్ డీన్, యువ సంగం కార్యక్రమం తెలంగాణ నోడల్ ఆఫీసర్ తెలిపారు.

# టీఎస్ యుటిఎఫ్ సమ్మెను జయప్రదం చేయాలి

-మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజయ్య ధనరాజ్



**యాచారం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించనున్న సమ్మె వాల్ పోస్టర్లను సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఆ ఉపాధ్యాయులు విడుదల చేశారు. అనంతరం మండల అధ్యక్షులు పి అంజయ్య, ప్రధాన కార్యదర్శి ధన్ రాజ్ మాట్లాడారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని పిఆర్సి నివేదిక ఆధారంగా పెండింగ్లో ఉన్న నాలుగు కరువు భత్యాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష ఉద్యోగులు కేజీబీవీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెలో ఉపాధ్యాయులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా దీప్‌శిఖా మహిళా క్లబ్ 60వ వార్షికోత్సవ వేడుకలు



**ఘట్కేసర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

హైదరాబాద్‌లోని ప్రముఖ మహిళా సంస్థ అయిన దీప్‌శిఖా మహిళా క్లబ్ శనివారం తన వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకుంది. సమాజానికి అంకితమైన 60 సంవత్సరాల సేవను గుర్తు చేసుకుంది, 1964లో స్థాపించబడిన ఈ క్లబ్ అవసరమైన మహిళలకు నిరంతరం మద్దతు ఇస్తూ, పేదలు, అనాథ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తుంది. వారి పనిలో ప్రధానమైనది 1987 నుండి కన్య గురుకుల హైస్కూల్ నిర్వహణ ద్వారా ప్రస్తుతం దాదాపు 1,400 మంది పిల్లలకు విద్యను అందిస్తుంది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు రాధిక మాలనీ మాట్లాడుతూ 60 ఏళ్ల సుదీర్ఘ వారసత్వంతో, ఈ క్లబ్ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు మద్దతు అందించడంలో, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో కృషి చేస్తుందని. దీప్‌శిఖా మహిళా క్లబ్ సమాజంలోని అవసరమైన వర్గాలకు సేవ చేయడానికి, సానుకూల ప్రభావం యొక్క తన వారసత్వాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జయేష్ రంజన్, మనీష్ సాబూ, విప్మా వీర్, సరోజ్ బజాజ్, ప్రశాంత్ గార్గ్, పెర్సీ ఇటాలియా, నరేందర్, దీప్‌శిఖా మహిళా క్లబ్ ఐపిపి సునీతా గగ్గర్, ఉపాధ్యక్షురాలు ప్రియాంక బహేటి, కార్యదర్శి సంగీత జైన్, కోశాధికారి భావన సంఘీ, ఉప కార్యదర్శి మీనాక్షి భూరియా, ఉప కోశాధికారి శివని త్రివేవాల్, సభ్యురాలు ఇంద్ర డోచానియా, సలహాదారు ఉషా సంఘీ పాల్గొన్నారు.



## సాటి మనిషి ప్రాణాల్ని కాపాడిన నారాయణపేట జిల్లా యువ శక్తి ఫౌండేషన్ మెంబర్ పుష్పలత

**-మానవసేవే మాధవసేవా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు**




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి**

డిసెంబర్23:నారాయణపేటజిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాసులు మార్గమధ్యమంలోఇంటికి వెళ్తున్న సమయంలో వెనకనుంచి వెహికిల్ ఢీకొట్టడంతో పాలమూరు జిల్లా నవోదయ హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది.కాలు మొత్తం విరిగిపోవడంతో వెంటనే ఆపరేషన్ చేయాలి లేకపోతే చాలా ప్రమాదం అతనికి రక్తం చాలా తక్కువగా ఉంది అని డాక్టర్స్ నిర్ధారించి కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అరుదుగా దొరికే బి నెగటివ్ బ్లడ్ బ్యాంకులలో ఎక్కడ దొరకకపోవడంతో 3రోజులు ఆపరేషన్ ఆపడం జరిగింది.చివరికి కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధుని ఆశ్రయించడంతో వెంటనే స్పందించి ఫౌండేషన్ మెంబర్ పుష్పలతకు సమాచారం ఇవ్వగా మానవత్వంతో స్పందించి సాటి మనిషిని కాపాడాలని ముందుకు వచ్చి రాత్రి సమయంలో రక్తదానం చేయడం జరిగింది. పుష్పలతకు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, పుష్పలత, రాజేశ్వరి,నాగరాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా ఏకరీతి దుస్తుల పంపిణీ



**వనపర్తి, డిసెంబరు 23 (ప్రజా జ్యోతి) :**

క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సీఎం కప్, రాబోయే రోజుల్లో జరిగే పాఠశాల క్రీడలలో విద్యార్థులు క్రీడా ఏకరీతి దుస్తులతో పాల్గొనేలా పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే వనపర్తిలోని హరిజనవాడ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయిని రంగనాయకమ్మ ఆలోచన మేరకు ఆమె మిత్రురాలైన నాగమణి వట్టెం సంఖ్యల సుహాసిని, శ్రీనివాస్ ముదిరాజ్ ముగ్గురు పదివేల చొప్పున ఖర్చు చేసి విద్యార్థులకు 22 జతల క్రీడా ఏకరీతి దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సోమవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ దాతలను అభినందించారు. క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక వికాసాన్ని కలగజేస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నయ్య, వాకిట రవికుమార్, విజయభాస్కర్, వెంకట్ రాములు, రుక్మొద్దీన్, రంగన్న, అరవిందు, బాలస్వామి, వరలక్ష్మి, నాగరాజు, సందీప్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం బస్సు జాత కార్యక్రమం

**(ప్రజా జ్యోతి ( వంగూర్ డిసెంబర్ 23**



ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్సు జాత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్సు జాత డిసెంబర్ 24 నాడు ఉదయం 9 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటున్న బస్సు జాత కార్యక్రమాన్ని వంగూరు మండల ఆశా వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ఆశా వర్కర్స్ యూనియన్ వంగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు కే సూర్య కళ బి సూర్యకళలు కోరారు సోమవారం వంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో బస్సు జాత వాల్ పోస్టర్లను విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనయని వారు విమర్శించారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగా మిగిలాయని అన్నారు సంవత్సర కాలంలో సమస్యను పరిష్కరించాలని మంత్రులకు అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన నేటికీ పరిష్కరించలేదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా పెండింగ్ పల్స్ పోలియో లెప్రసీ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు నేను పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాండ్లు నిర్మల అలివేల లక్ష్మమ్మ జ్యోతి ఆశా వర్కర్స్ శ్యామల వసంత పార్వతమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సీఎం కప్పు సైకిలింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఘనంగా సన్మానం

**-రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన ట్రైనీ కలెక్టర్**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 20న మక్తల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ 10.కి.మీ. రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలలో మక్తల్ ఎంపీపీఎస్ (జిపి)ఐదవ తరగతి విద్యార్థి భరత్ కుమార్ పాల్గొని, అసమాన శక్తిని ప్రదర్శించి సబ్ జూనియర్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం పొంది, సీఎం కప్ రాష్ట్రస్థాయి సైకిలింగ్ క్రీడలకు ఎంపికైనట్లు, జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ద్వారా సమాచార అందినట్లు, పాఠశాల హెచ్ఎం పరంధాములు,ఎస్ జి టి టీచర్, కోచ్ బి.దీప సోమవారము ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్పు సైకిలింగ్ పోటీలకు ఎంపికైన భరత్ కుమారును, అందుకు కృషిచేసిన ఎస్జీటీ టీచర్ బి. దీపను నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ ఐఏఎస్ గరీమ నరోల్ల ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే పాఠశాలలో ఈ నెల 23న రాష్ట్రస్థాయి సీఎం కప్పు సైకిల్ పోటీలకు ఎంపికైన భరత్ కుమార్ ను హెచ్ఎం పనుందాములు , ఉపాధ్యాయులు బి. దీప బాబు, శ్రీవిద్య, అశోక్ ఘనంగా సన్మానించి అభినందించారు. పాఠశాల హెచ్ఎం పరంధాములు మాట్లాడుతూ మొదటిసారిగా మా పాఠశాల విద్యార్థి భరత్ కుమార్ సీఎం కప్ రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన అందులకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, విద్యార్థి భరత్ కుమారును,కృషిచేసిన టీచర్ బి.దీపను అభినందించారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలను ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఘనంగా









**-దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీనకొరకుపుట్టియున్నాడు**

**-ఆయనే మన ప్రభువైన యేసుక్రీస్తు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:**

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్లో సోమవారం రోజున సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరపడం జరిగింది. ముందుగా బైబిల్ వాక్యాన్ని విద్యార్థుల ద్వారా చదివించిన అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలనుప్రారంభించారు.స్కూల్ కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు మీఅందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు అంటూ సామెతల గ్రంథం నుండి బాలుడు నలవవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు అంటూ విద్యార్థులు వినిపించడం జరిగింది.మీరుఅంత మంచి లక్షణాలను పెంపొందించుకోవాలని కులాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం విద్యార్థుల లక్షణమని పాఠశాల కరస్పాండెంట్ మధులిక రెడ్డి అన్నారు.అదేవిధంగా యేసు క్రీస్తు జన్మించిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం మన అందరికీ అదృష్టంగా భావించాలని అందరూ సోదర భావాలతో మెలగాలని క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు. అనంతరంబహుమతులుస్వీట్స్.చాక్లెట్స్ ఇస్తూ ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. కరస్పాండెంట్ మధులిక రెడ్డి,ప్రిన్సిపాల్ నందిని. ఉపాధ్యాయులు ప్రభాకర్,ప్రమీలరాణి. అమూల్య.ప్రియాంక. తిప్పన.మరియు తదితర అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ రెగ్యులేటర్ కి ప్రత్యేక పూజలు చేసి 820 క్యూసెక్కుల సాగునిటీ విడుదల చేసారు మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ ఏడాది వర్షాలు బాగా కురియడంతో జూరాల జలాశయంలో ఆశించిన మేరకు నీటి నిల్వ ఉండటం ఆయకట్టు రైతులు యాసంగి పంటలు పండించుకోవడానికి జూరాల ఎడమ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసామని ఆయన అన్నారు, సాగు నీటిని పొదుపుగా వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. పాలమూరు జిల్లా వరప్రదాయిని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు,నీటిని విడుదల చేయాలని ఉద్దేశంతో, అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ ద్వారా రైతులకు సాగునీటి అవసరాలకు 820 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షుడు కే.జీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షుడు ఎస్ ఎం అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# పీ.వీ.నరసింహారావు వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాళులు

**-భారతదేశానికి మొట్టమొదటి ప్రధాని పి. వీ.నరసింహారావు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:**

అలంపూర్ ఎర్రవల్లి మండల కేంద్రంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పి. వీ.నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ,భారత రాజకీయాలలో అపరచానికుడు అనే పేరు గాంధీ నెహ్రూ కుటుంబాలకు చెందిన తొలి కాంగ్రెస్ నేతగా ప్రధాని పదవి కాలాన్ని పూర్తిచేసిన అరుదైన ప్రతిష్ట మైనారిటీ ప్రభుత్వాన్ని నిలకడగా నిబ్బరంగా ఐదేళ్లు నడిపించిన తెలుగు నేతృత్వం ఇవన్నీ తలుచుకోగానే గుర్తుకు వచ్చే పేరు పాములపర్తి వెంకట నరసింహారావు సీతారామారావు రుక్మాబాయమ్మ పుణ్య దంపతులకు 28 జూన్ 1921న జన్మించారు వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు రత్న బాయిలు పి.వీ.ని దత్తత తీసుకున్నారు.ఈ విధంగా దేశ పితాని కోరిన మహామనిషి స్థిత ప్రజ్ఞుడు సంక్షోభ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను అడ్డుకు చేర్చిన అసమాన్యుడు తనవారినే కాదు రాష్ట్రాన్ని దేశాన్ని దుఃఖ సాగరంలో ముంచి డిసెంబర్ 23వ తేదీన 2004 సంవత్సరమున గుండెపోతుతో కన్నుమూశారు. స్థిత ప్రజ్ఞుడు. సంస్కరణశీలి న్యాయ శాస్త్రజ్ఞుడు



అందరికీ అనుకూలతగా మన తెలంగాణ మహనీయుడు సాహిత్య సుగందాలకు వెదజల్లిన వాడు లోపలి మనిషిని అందంగా ఆవిష్కరించిన వాడు ఎదిగిన కొద్ది ఒదిగి ఉండడం తెలిసినవాడు దక్షిణ భారత దేశానికీ మొట్టమొదటగా ప్రధాని పీఠం అదృష్టంచిన వాడు పీ.వీ.నరసింహారావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జోగుల రవి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి,భాస్కర్ రెడ్డి,వెంకటన్న అల్లబకాస్. బజారి,రాజ్ కుమార్. శాంతన్న,ఎం.వెంకటేష్. బలరాం,నారాయణ. రాముడు,ఈదన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని ఘనంగానివాళులర్పించడం జరిగినది.

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ను పరామర్శించిన ఎమ్మెల్యే Dr. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 23( ప్రజా జ్యోతి ప్రతినిధి)**



ఇటీవల మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి మరణించడంతో మాజీ ఎమ్మెల్యే తిమ్మాజిపేట మండలంలోని నేరెళ్ళపల్లి సొంత గ్రామమైన సోమవారం రోజు ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొని మర్రి జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ అదేవిధంగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. గత 15 రోజులుగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న సందర్భంగా అంతక్రియలకు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి పాల్గొవనడానికి వీలు కాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్,డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**



అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం తాడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మోడల్ హౌస్ పనులను ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ని చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ నర్సులను ల్యాబ్ టెక్నీషియన్స్ రెగ్యులర్ చెయ్యాలి

**-వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నీ కలిసి వినతిపత్రం ఇచ్చిన డాక్టర్.ప్రేమ్ కుమార్ సామజిక విప్లవకారుడు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:**



అలంపూర్ ఎర్రవల్లి మండలం యాక్తాపురం గ్రామనికి చెందిన సామాజిక విప్లవకారుడు డాక్టర్.ప్రేమ్ కుమార్ హైదరాబాదులోని తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి చాంబర్ లో డాక్టర్ ప్రేమ్ కుమార్ సామాజిక విప్లవకారుడు మర్యాదపూర్వకంగా కలిసి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్,నర్సులకు. ఎన్నో ఏళ్ళుగా వెట్టి చాకిరీ చేస్తూ జీవనం గడుపుతున్న ల్యాబ్ టెక్నీషియన్ లను ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు నర్సులను 2.ఏ.ఎన్.ఎం రెగ్యులర్ చెయ్యాలనీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నీ కలిసి వినతిపత్రం అందజేశారు.వైద్య ఆరోగ్య శాఖలో వారి సేవలు ఎంతో అమూల్యమైనవి అని వారి జీవితాలు ఫణంగా పెట్టి కరోనా సమయంలో వారు పని చేసారు వారిని రెగ్యులర్ చెయ్యాలనీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని.పే స్కేల్ వర్తిపచెయ్యాలని. ల్యాబ్ టెక్నీషియన్ నర్సింగ్ నియామకాల్లో 50 % మార్క్స్ వెయిటేజ్ ఇవ్వాలని.ఎక్షగ్రేసీయా ఆరోగ్యభీమా వర్తింపజేయాలని ఎటువంటి రాత పరీక్ష లేకుండా వీరిని రెగ్యులర్ చెయ్యాలనీ జనాభా ప్రాతపదికన సబ్ సెంటరు ఏర్పాటుచేయాలని గత ప్రభుత్వం ల్యాబ్ టెక్నీషయన్లు ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు నర్సుల సమస్య పరిష్కారానికి వేసిన త్రిసభ్య కమిటీ ద్వారా న్యాయ పరమైన చిక్కులు తొలగించి వీరిని రెగ్యులర్ చెయ్యాలనీ వైద్యఆరోగ్య శాఖమంత్రి నీ కోరినట్లు,సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.ఈ కార్య క్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ద్వితీయ బహుమతి



**వనపర్తి, డిసెంబరు 23 ప్రభాతవార్త:**

రతన్ టాటా కప్ సౌత్ ఇండియా న్యూ మార్ష్ కుంగ్ ఫూ కరాటే డు థాయిక్వాండో ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు ఇటివలే షాద్ నగర్ లో జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న వనపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ హరిజనవాడ విద్యార్థులు తమ చక్కటి ప్రతిభను కనబరిచారు. పాఠశాలలో ఏడోవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థి రంగస్వామి చక్కటి ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి గెలుపొందారు. రంగస్వామిని ట్రైనర్ గా వ్యవహరించారు. మాస్టర్ రాము, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఆరవ రోజుకి చేరిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష

**-పిజెపి క్యాంపులోనే కోర్టు స్థలాన్ని కేటాయించాలి**

**-అందరికీ అనుకూలమైన స్థలం**




**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 23:**

గద్వాల్ జిల్లా కేంద్రంలో కోర్టు సమీపంలో ఆరవ రోజున నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు జిల్లా కోర్టును పూడూరు శివారులోకి న్యాయస్థానాలను తరలించ వద్దన్నా డిమాండ్ తో న్యాయవాదుల చేపడుతున్న రిలే నిరసన దీక్షలు సోమవారానికి ఆరోవ రోజుకి చేరుకున్నాయి.దీక్షలో యువ న్యావాదులు ఎస్ జి.ప్రవీణ్ కుమార్,కె సురేష్,కావలి వెంకట్. గౌడంపల్లి మహాలక్ష్మి కూర్చున్నారు.సీనియర్ న్యాయవాదులు ఇస్మాయిల్,శ్రీకాంత్. రాధాకృష్ణ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డిలు పూలమాలు వేసి వారిని దీక్షలోకి ఆహ్వానించారు.

# గణిత దినోత్సవ ఘనంగా జరుపుకున్న విద్యార్థులు




**కృష్ణ మండలం పరిధిలోని ప్రజాజ్యోతి డిసెంబర్: 23**

ముడుమల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఇతర ఉపాధ్యాయనీ బృందం తెలిపారు.. గణిత జాతీయ దినోత్సవాన్ని పురాతన కాలం నుంచి ఆర్యభట్ట మహావీరులు వంటి గణిత శాస్త్రంలో ఘననీయులైన కృషిచేసిన అనేకమంది పండితులు ఉన్నారు. వారిలో శ్రీనివాస్ రామానుజన్ చిన్నతనం నుండే తన మేధవ శక్తిని చాటారు. అతను సంఖ్యల సిద్ధాంతం అనంత శ్రేని మొదలైన ప్రాథమిక మరియు అద్భుతమైనదిగా పరిగణించబడే రచనలు చేశారు. శ్రీనివాస్ రామానుజన్ జన్మదిన అయిన డిసెంబర్ 22వ ఆదివారం కావడంతో 23 సోమవారం రోజున దేశవ్యాప్తంగా గణిత దినోత్సవాన్ని జరుపుకుంటారు. పిల్లలు తమ కృషితో గణిత దినోత్సవ పాఠశాల గణిత గుర్తులు కనపడే విధంగా తయార చతురస్త్రం, త్రిభుజ, దీర్ఘ చతురస్రం, కూడిక, తీసివేతలు, గుణకారం, బాగాహారం, గడియారం అంకెలు సంఖ్యలు గణిత ఆకారాలు తదితర అంశాలు యందు సమూనాలు తయారు చేసి తరగతి వారిగా వ్యవహరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల డిసెంబర్ 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ సర్వే పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సర్వే సందర్భంగా మండలాల వారీగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు,ఇప్పటివరకు సేకరించిన లబ్ధిదారుల వివరాలు,వాటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన వివరాలు గురించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.ఆ వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అన్ని గ్రామ స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని పంచాయతీ జిల్లా అధికారికి ఆదేశించారు.ఎంపీడీవోలు సూపర్‌వైజర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి,వారికి రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి,వారితో రోజుకు మూడుసార్లు నివేదికలు సేకరించాలని ఆదేశించారు. సూపర్‌వైజర్లు,సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పనిచేసి, వారి పనితీరును ఎంపీడీవోలు ప్రతిరోజూ పర్యవేక్షించాలని అన్నారు.బఫర్ సమయం తక్కువగా ఉన్నప్పుడు ఎంట్రీలు త్వరగా చేయాలని,అవి పూర్తయ్యేలా ఉదయం ప్రారంభించాలన్నారు.టార్గెట్ ఎప్పటికప్పుడు పూర్తిగా చేయడం అత్యంత ముఖ్యమని,లేకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అధికారులకు ఆదేశించారు. నెట్‌వర్క్ అందుబాటులో లేని ప్రాంతాల్లో,డేటా నమోదు కోసం ఫిజికల్ దరఖాస్తులను కూడా స్వీకరించాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉన్నప్పుడు, అవసరమైతే



ఇతర సిబ్బందిని సర్వే కోసం నియమించుకోవాలని అన్నారు.పాక్షికంగా సేవ్ చేసిన దరఖాస్తులను పరిశీలించి, నిజమైనవైతే మాత్రమే పాక్షిక స్థితిలో ఉంచాలని,లేదంటే పూర్తి స్థాయిలో నమోదు చేయాలని, అలాగే సర్వే ఎందుకు నిలిచిపోయిందో స్పష్టమైన కారణం నమోదు చేయాలని ఆదేశించారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయర్లు అందరూ కేవలం ఆన్‌లైన్ ఆథెంటికేషన్ మాత్రమే చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రగతి తప్పనిసరిగా ఉండాలని,సర్వేను సమయానికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు,జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ,డి.పి.ఓ శ్యామ్ సుందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తేనే ప్రగతి సాధ్యమవుతుంది

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్23:**

అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శాఖల వారీగా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆస్పిరేషన్ నర్వ బ్లాక్, నారాయణపేట జిల్లా పై జిల్లా అధికారులు, చెందిన అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు.ఈనెల 26న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నర్వ మండల0లోని రాయికోడ్,గ్రామాలలో పర్యటించనున్నారని,ఆయా గ్రామాలతో పాటు, నర్వ మండలంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి ఎంత మేర చేకూరిందనే వివరాల నివేదికను అధికారులు శాఖల వారీగా సిద్ధం చేసుకుని ఉండాలని, పూర్తిస్థాయి రిపోర్ట్ ను రేపటి వరకు తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆస్పిరేషన్ నర్వ బ్లాక్ లో ప్రభుత్వ శాఖల అధికారులు 40 ఇండికేటర్ల వారీగా సమగ్ర వివరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అధికారులు అన్ని వివరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.నర్వ మండలంలోని పంచాయతీల వారీగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికను తయారు చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే విద్యా, వైద్యం, వ్యవసాయ,సంక్షేమ,ప్రణాళిక శాఖల అధికారులు సమగ్ర వివరాలతో కూడిన రిపోర్ట్ లను సమర్పించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అందరూ అధికారులు సమిష్టిగా పనిచేసే కేంద్రమంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరిమానరుల,డి ఆర్ డి ఓ మొగులప్ప,డి. పి ఓ. కృష్ణ, డిప్యూటీ సి. ఈ. ఓ. జ్యోతి,పీ ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, డి. ఈ. ఓ. గోవిందా రాజులూ,వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,డి డబ్ల్యు ఓ జయ, జిల్లా ఆస్పత్రి సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మమ్మద్ ఖలీల్,షెడ్యూల్ కులాల అభిరుద్ది అధికారి ఉమాపతి,ఫిషరీస్ అధికారి రెహమాన్,సివిల్ సప్లై అధికారి సుదర్శన్,అధికారులు తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో రైతులకు ప్రాముఖ్యత





**-రుణమాఫీ పథకం రైతులకు వరం**

**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 23ప్రజా జ్యోతి**

ప్రజా పాలనలో రైతులకు ప్రాముఖ్యత ఉంటుందని,రుణమాఫీ పథకం రైతులకు వరమని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.బిజినపల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాలను భాగంగా రైతులకు స్పింకులర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపుతున్నానని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో 31 వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని, బిజినపల్లి మండలంలో నాలుగు విడుదలలో 7329 మంది లబ్ధిదారులకు 59 కోట్ల రైతు రుణాలు మాఫీ ఇయ్యాయని అన్నారు.త్వరలోనే రైతుబంధు కూడా రైతులకు అందుతుందని, రైతుబంధు చిన్న సన్నకారు రైతులకు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాళ్ల గుట్టలకు కూడా రైతుబంధును అందించారని ప్రస్తుతం అలా జరగకుండా వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక నిబంధనలు రూపొందించడం జరిగిందని,సాగు చేసే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.



# ఇల్లు లేని ప్రతి లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోవాలి

**-ప్రతి ఇందిరమ్మ ఇంటిని తనకి చేస్తా**

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని, ఇల్లు లేని ప్రతి లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మోడల్ స్కూల్ నిర్మాణపు పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిసె లేని సమాజ స్థాపన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి నియోజకవర్గంలో 3,500 మంది లబ్ధిదారులకు ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. గతంలో వైయస్సార్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్వహించడం జరిగిందని ప్రస్తుతం అవసరం ఉన్న ప్రతి లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోవాలని పూర్తిస్థాయిలో విచారణ చేసి ఎంపిక చేయడం జరుగుతుందని,లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని ప్రతి ఇంటిని తనకి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు,చైర్మన్ కల్పన అధికారులు పాల్గొన్నారు.





# రిలయన్స్ క్యాంప కోల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్లో రిలయన్స్ క్యాంప కోలా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఈ నెల 24, 25, 26 తేదీలలో నిర్వహించనున్నట్లు సంస్థ ఇంచార్జ్ నవీన్వాదేకార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్రికెట్ పోటీలలో జిల్లా స్థాయి క్రికెట్ ఆటగాళ్లు మాత్రమే పాల్గొనాలని,టోర్నమెంట్లో మొదటి బహుమతిగా 20వేల రూపాయలు,రెండవ బహుమతి పదివేల రూపాయలు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బెస్ట్ బౌలర్,బెస్ట్ బ్యాట్స్మెన్,బెస్ట్ ఫీల్డర్లకు ఇవ్వబడతాయని,వివరాలకు905222224-9966243109-8919386105-9493450450 ఫోన్ నెంబర్ లకు సంప్రదించాలని అన్నారు.




# నేడు మాజీ మంత్రులు రాక

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావులు నేడు నాగర్కర్నూల్ నియోజకవర్గం తిమ్మాజిపేట మండలం నేరెళ్లపల్లి గ్రామానికి రానున్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్థన్ రెడ్డి తండ్రి ఇటీవలి మరణించిన విషయం విధితమే. దీంతో మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ అగ్ర నేతలు నేరెళపల్లికి వస్తున్నారు. కాగా సోమవారం ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎంఎల్సీ శేరి సుభాష్ రెడ్డి పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో కీలకమైన నేతగా, ప్రముఖ పారిశ్రామికవేత్త అయిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రతిరోజూ వందలాది మంది కలిసి తమ సానుభూతి ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీష్ రావులు నేడు రానున్నారు. వీరితోపాటుగా ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నేరెళ్లపల్లి గ్రామానికి తరలి రావాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ కుమార్ మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సీసీ రోడ్లను నాణ్యతతో చేపట్టాలి

**-ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్,డిసెంబర్ 23ప్రజా జ్యోతి**

సీసీ రోడ్లను నాణ్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం బిజినపల్లి మండలం పరిధి లోని కెమ్యా తాండలో ఆంజనేయస్వామి గుడికి సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణాలను ఎలాంటి విమర్శలకు తావు లేకుండా నాణ్యతతో చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణి కి 13 ఫిర్యాదులు



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 23ప్రజా జ్యోతి**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎస్ పి కార్యాలయం లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణి కార్యక్రమానికి 13 ఫిర్యాదులు వచ్చాయని పోలీస్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.అడిషనల్ ఎస్పి సిహెచ్.రామేశ్వర్ స్వయంగా ఫిర్యాదుదారుల వినతులను స్వీకరించారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఆరోగ్య సూచికలో నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలి

**-జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం.వెంకట దాస్**

నాగర్ కర్నూల్,డిసెంబర్ 23 ప్రజా జ్యోతి



జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ద్వారా ప్రభుత్వం అమలుపరుస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో నిర్దేశించిన లక్ష్యాలను 100% ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తి చేయాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం. వెంకటదాస్ అన్నారు.సోమవారం బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి, బిజినపల్లి,పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన సికిల్ సెల్ పరీక్షలను ప్రతి ఒక్కరికి నిర్ధారణ పరీక్షలు క్షేత్రస్థాయిలో చేయాలని,వందరోజుల క్షయ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని సూచించిన దినాలలో గ్రామాలలో కార్యక్రమం ముందు రోజు ప్రత్యేకంగా ప్రచారం చేస్తూ రోగులను గుర్తించి సూచించిన శిబిరాలలో రోగులకు తెమడ మరియు ఇతర పరీక్షలు చేయించాలన్నారు.30 సంవత్సరాల పైబడిన అందరికీ సాధారణ అధిక ఒత్తిడి దయాబెటిక్ పరీక్షలు చేయాలని గతంలో ఉన్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపోవు మందులను అందజేయాలని, క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తల ద్వారా ఇంటింటా సర్వే నిర్వహిస్తూ గర్భిణీలకు నమో గర్భిణీలను అన్ని రకాల రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు చేయాలని ప్రతి గర్భిణీని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించే విధంగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎం. నారాయణస్వామి,డాక్టర్ ప్రసన్న,డాక్టర్ మేఘనా రెడ్డి, మెడికల్ అధికారి శివకుమార్,వైద్య ఆరోగ్య సిబ్బంది చంద్రశేఖర్,యాదగిరి,సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పొలంలో రైతు మృతి

నాగర్ కర్నూల్,డిసెంబర్ 23 ప్రజా జ్యోతి



ప్రమాదవశాత్తు పొలంలో కిందపడి రైతు మృతి చెందిన విషాద సంఘటన సోమవారం బిజినపల్లి మండలంలో చోటుచేసుకుంది.స్థానికులు ఇచ్చిన వివరాల ప్రకారం కావాలి కృష్ణయ్య (47) ఈదుల్ చెరువు సమీపంలోని వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటూ కృష్ణయ్య ప్రమాదవశాత్తు గుంతలో పడ్డాడు.దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన కృష్ణయ్యను చుట్టుపక్కల రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వెంటనే ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి మృతి చెందినట్లు ధృవీకరించారు.

## నారాయణ పూర్ లో సిసిరోడ్డు పనులు

తాండూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):-



వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం( ఎన్ఆర్ఈజీఎస్) నిధుల ద్వారా చేపట్టిన సిసి రోడ్డు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామానికి చెందిన కోటకొండ అంజిలప్ప ఇంటి నుంచి నాగులకట్ట వరకు రూ 8లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకుడు నర్సిములు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**-కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే**
**-పండుగలు శాంతియుతంగా జరుపుకోవడమే ప్రభుత్వ లక్ష్యం**
**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
**-సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**

తాండూర్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:-



ప్రపంచవ్యాప్తంగా ఈనెల 25న జరుపుకునే ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. సోమవారం రోజు తాండూరు పట్టణం వైట్ ప్యాలెస్ నందు ప్రభుత్వం ద్వారా అధికారికంగా నిర్వహించిన సెమీ క్రిస్టమస్ వేడుకలకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తాండూరు డిఎస్ కోట్రికా జనార్దన్, తాండూర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ కిరణ్ రొనాల్డ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను అంగరంగా వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించేలాగున ఈనెల 25న జరుపుకునే క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలోని క్రైస్తవులందరినీ ఒకే చోట చేర్చే లాగున సెమీ క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహించే అవకాశం కల్పించడం శుభసూచికమన్నారు. ఏసు క్రీస్తు ప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంతోమంది క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలతో జరుకునే క్రిస్టమస్ పండగను అందరి సహకారంతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు తహసిల్దార్ తారాసింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,సీనియర్ నాయకుడు పురుషోత్తం రావు, ముస్లిం నాయకుడు ముస్తఫా పటేల్,పలువురు పాస్టర్లు, ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదరీ సోదరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):



ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సమస్యలు )సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రలతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (114) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈసందర్భంగా క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేక వనంపల్లిలో నూతన గృహప్రవేశం హాజరైన మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్

మోమిన్ పెట్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి )

మోమిన్ పెట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో సూర్యాపేట మాణిక్ రావు నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ హాజరయ్యారు సోమవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో సూర్యాపేట మాణిక్ రావు గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా మండలాధ్యక్షులు శంకర్ యాదవ్ సందర్శించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నివసించే ప్రజలు ఇంటి గుణం వాకిలి చెప్తుందని పెద్దలు అంటుంటారు కాబట్టి ఉండటానికి నివాస గృహం అందంగా ఉండాలని గృహం అందంగా ఉన్నప్పుడే ఆ ఇంట్లో సుఖశాంతులతో భార్యా పిల్లలు అందరూ బాగుండాలని వారు కొనియాడారు పేద ప్రజలమైనప్పటికీ ఇల్లును చక్క దిగ్దే దిశలో వెళ్లాలని కాంగ్రెస్ హయాంలో వస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేదలు సరిగా కట్టుకొని సుఖ జీవనం గడపాలని ఆయన కోరారు ప్రతి ఇంటికి ఒక కొత్త ఇల్లు మంజూరు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు రావడం సమంజసమే వాటిని ఉపయోగించుకొని నూతన గృహాలు ఏర్పరుచుకోవాలని ఆయన కొనియాడారు ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని ప్రభుత్వం ఇచ్చే నిధులను ఉపయోగించుకొని గృహాలు నేర్పించుకోవాలని ఆయన కోరారు



## సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి



– ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

పరిగి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):

పరిగిలోని తుంకల్ గడ్డలో గల స్మర్ణఫెయిత్ చర్చ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలో డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ సోదరుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవడం వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని,క్రిస్టియన్ సోదరులకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారి అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో గల క్రిస్టియన్ చర్చల అభివృద్ధికి తోపాటు ఆస్తుల పరిరక్షణకు తన వంతు కృషి ఉంటుందని క్రిస్టియన్ సోదరులకు తెలిపారు.ఎఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్ పవర్, కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చక్రం పల్లిలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్



మోమిన్ పేట్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి )

మోమిన్ పెట్ మండల పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయాలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు దైవచింతనతో పూజలు నిర్వహించడం హిందూ సాంప్రదాయం అని అన్నారు ప్రతి ఒక్కరికి దైవభక్తి దేశభక్తి కలిగి ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు డి వెంకట్ మాజీ



ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ కౌన్సిలర్ అనంతరెడ్డి మాజీ సొసిటీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు గోవిందపూర్ బిచ్చ న్న శ్రీరాములు వెంకటేశం ఎల్లారెడ్డి మహిపాల్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి మల్లేష్ అర్జున్ గౌడ్ దయాకర్ గౌడ్ శ్రీనివాస్ సుభాష్ గౌడ్ మరణ మైనార్టీ నాయకులు ఘాయాజ్ సుభాన్ రెడ్డి పాడిగల అశోక్ నాయక నరసింహ సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్ గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసినఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.





బషీరాబాద్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని రైతు వేదిక ఆవరణలో సోమవారం నాడు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 51 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణి లక్ష్మి షాది ముబారక్ నిరుపేదలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు బస్సు ఫ్రీ, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ రైతు రుణమాఫీ, ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తుందని అన్నారు. ఆర్ గ్యారంటీలో స్కీం లో కూడా మిగతా పథకాలు కూడా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లొ సొసైటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ రెడ్డి. సొసైటీ వైస్ చెర్మన్ అజయ్ ప్రసాద్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెందర్ నాయక్. మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు కలల్ నర్సిములు గౌడ్. వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు. తాసిల్దార్ వెంకటేష్. రామ్ నాయక్ . మాజీ సర్పంచులు మాజి ఎంపీటీసీ లు. కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవచండి పారాయణ సాహిత హూామం



బషీరాబాద్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం రోజు అయ్యప్ప గురు స్వాములు, స్వాములు ఘనంగా శ్రీ నవ చండి పరాయాన సహిత హూామం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిలు గురుస్వామి, రాకేశ్ స్వామి, రోహిత్ మహారాజ్ ,పవన్ స్వామి, లింగస్వామి, చందర్ స్వామి, బిక్షపతి స్వామి, అంబ ప్రసాద్ స్వామి,వివిధ గ్రామం నుంచి వచ్చిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

**- బాలికలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు**

**- పరిగి డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు**



**పరిగి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింలు సమక్షంలో విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు,1930 ,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు.ఈ కార్యక్రమం ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం -181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ యం అజ్మాతుల్ల, అధ్యాపక బృందం. విద్యార్థిని విద్యార్థులు, షీటీం సభ్యులు మనీషా, శోభ రాణి పాల్గొన్నారు.ం

# నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

**-విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ**

**బషీరాబాద్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూర్ రాజ్ కుమార్ అన్న జన్మదినం పురస్కరించుకొని బీసీ సంఘం బషీరాబాద్ మండల అధ్యక్షుడు నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డి గణపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు మరియు స్కేలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బషీరాబాద్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరు రాజకుమార్ అన్న జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు ప్యాడ్సు పెన్నులు కాపీలు స్కేల్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, అన్న ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ప్రతిసారి రాజ్ కుమార్ జన్మదిన సందర్భంగా తన వంతు సాకారం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు . ఈ కార్యక్రమంలో తలారిపోచప్ప, నాకోటి అశోక్, సాకలి అశోక్, తలారి పర్వతప్ప, కొత్తపేట మహిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# పలు గ్రామాలను సందర్శించిన ఎస్ఐ పి శంకర్





**బషీరాబాద్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో సోమవారం రోజు పలు గ్రామాలనుఎస్ఐ పి శంకర్ మల్కన్‌గిరి,రెడ్డి గణపూర్ మరియు మంతటి గ్రామలను సందర్శించి గ్రామ పెద్దలతో యువకులతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంలో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ గ్రామాలలో యువత మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరానికి ఎదగాలని అన్నారు. గంజాయి మద్యానికి బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్నవారు ఓటిపిలతో సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త ఉండాలని సూచించారు. బైకులు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. ఈనెల డిసెంబర్ 31 అని చిన్నపిల్లలు మద్యం సేవించి బైకులు ఇష్టం వచ్చినట్లు నడపడం ప్రమాదాలకు దారి తీయవచ్చు తల్లిదండ్రుల మీ మీద ఆశలు పెట్టుకున్నారు అటువంటి కార్యక్రమాలు ఎవరు ఏర్పాటు చేసుకోవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠినమైన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జైలు నుండి వచ్చిన రైతులను పరామర్శించిన ఎంపీ డీకే అరుణ



**దుద్యల్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:**

దుద్యాల మండల పరిధిలో లగచర్ల ఫార్మా బాధితులు అధికారులపై దాడి కేసులో సుమారు 37 రోజులు సంగారెడ్డి కారాగారంలో ఉండి బేల్ పై విడుదలైన రైతులను సోమవారం రోజు ఎంపీ డీకే అరుణ పరామర్శించారు. అలాగే ఘటన స్థలంలో జరిగిన సంఘటనలను అడిగి తెలుసుకున్నారు. లెగచర్ల, రోటిబండ తండా , పులిచెర్ల తాండ రైతుల అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వం ఫార్మా కాకుండా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తే భూములు అయ్యామని కూడా రైతులు వాపోయారు. తాను రైతుల అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్రానికి మరోసారి తరపున అభిప్రాయాన్ని పంపిస్తాను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అరుణ తో పాటు స్థానిక రైతులు, బిజెపి నాయకులు బంటు రమేష్, రాష్ట్ర ఓబిసి మోర్చా సభ్యులు బాబాయ్ నాయుడు, నియోజవర్గ స్థాయి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవాబుపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సాధీనంలో

**-కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి"జాతీయ రైతు దినోత్సవం"**

**నవాబుపేట్ డిసెంబర్ 23( ప్రజా జ్యోతి )**



సందర్భంగా పదివేళ్ళు మట్టిలోకి వెళితే మన అయిదు వేళ్ళు నోటిలోకి వెళ్తాయి అలాంటి దేశానికి అన్నం పెట్టే రైతులను ఘనంగా సన్మానించి రైతులందరికీ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు మధుసుదన్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటట్ రెడ్డి ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి శివ ప్రసాద్ జనరల్ సెక్రటరీ ఎగ్బాల్ ఇక్బాల్ కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ సీనియర్ నాయకులు తలారి రాజు అశోక్ యాదయ్య శామయ్య ప్రభాకర్ సంగమేష్ సురేష్ గౌడ్ రాములు గోపాల్ శివరాజ్ బుచ్చయ్య ఎన్ ఎస్ యూ ఐ ప్రెసిడెంట్ టిప్పు సుల్తాన్ భుజంగం రాజశేఖర్ మాణిక్యం బాలరాజ్ పాల్గొన్నారు

## పెరిగిపోతున్న అప్పులతో ఇబ్బందులు పడుతున్నాం

**-మధ్యాహ్నం భోజన నిర్వాహకుల ఆవేదన**

**తాండూర్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :-**



తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో రోజురోజుకు అప్పులతో ఇబ్బందులు పడుతున్నామని మధ్యాహ్నం భోజన నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు చేయాలంటూ అధికారులు, ఉపాధ్యాయుల ఒత్తిడి పెరిగిపోవడంతో పాటు చేసిన అప్పులు సకాలంలో చెల్లించకపోవడంతో మరింతగా ఇబ్బందికరంగా మారిందని కార్మికులు చెప్తున్నారు . ప్రభుత్వం స్పందించి వెంటనే మధ్యాహ్నం భోజనం నిర్వాకులకు బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం





**జహీరాబాద్, డిసెంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ ఝరసంగం మండల కేంద్రంలో గోపన్ పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జాతర మహోత్సవంలో చిన్న పెద్ద మహిళలు చుట్టుపక్కన గ్రామస్తులు భార్య తరలివచ్చి జాతర మాసంలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకుంటారు. ఈ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజి సర్పంచ్ సీతారాం రెడ్డి, మన్నపూర్ మాజి సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, యువ నాయకులు చిన్న రెడ్డి, గ్రామస్థులు లింగన్న, లక్ష్మాన్న, మాణిక్ రెడ్డి, అంజన్న, సత్యం, నర్సింలు, శివరాం, గోపాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గౌరక్ నాథ్, శ్రీనివాస్ రెడ్డి, అంజి రెడ్డి, రాజు, గోవింద్, సురేష్,సుభాష్ రెడ్డి, యదుల్,కృష్ణ, పాండయ్య, గోపాల్ రెడ్డి, శ్రీశైలం, శివ రావు, చందర్, రమ్మన్న, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం




**-సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం**

**-గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధురనీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు**

**-అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవ సేవ**

**-క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్టమస్ శు భాకాంక్షలు**

**-మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్-23,**

మెదక్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో మాయ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మైనార్టీ సంక్షేమ అధికారి జామలా నాయక్, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు పాల్గొనగా ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే 30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు. గత పాలకులు మెదక్ జిల్లా అభివృద్ధికి కన్నెత్తి కూడా చూడలేదని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచామన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మెదక్ జిల్లాకు వస్తున్నట్లుగా వివరించారు.వినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. ఈ సందర్భంగా క్రిస్టమస్ విందులో శాసనసభ్యులు , ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**- డిఆర్ఓ భుజంగరావు**



**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్-23,**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు తో పాటు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరిం చారు .సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 85 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ సంబంధిత సమస్యలు-35, ఇందిరమ్మ ఇండ్లు-12, పింఛన్-03, ఇతర సమస్యలు 35 దరఖాస్తులు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి, డిఏలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి



**అల్లాదుర్గం డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. పంచాయతీరాజ్ మినిస్ట్రీ రియల్ ఎంప్లాయిస్ కు రావలసిన పి ఆర్ సి, నాలుగు డీఏలను ప్రభుత్వం వెంటల విడుదల చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రీ అల్లాదుర్గం యూనిట్ అధ్యక్షులు శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. అల్లాదుర్గం ఎంపిపి సమావేశ మందిరంలో వార్షిక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం పంచాయతీరాజ్ మినిస్ట్రీ రియల్ ఎంప్లాయిస్ కు రావలసిన డి ఏ లు, పిఆర్సి వెంటనే విడుదల చేయాలని ఏవైనా యూనిట్ సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తేవాలని సమావేశంలో సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవచారి, ఎంపీడీవో చంద్రశేఖర్, రేగోడు, పెద్ద శంకరంపేట్, సూపర్డెంట్లు రమేష్, షాకిర్ అలీ, సిబ్బంది చంద్రశేఖర్ ,రవీందర్ అజిముద్దీన్, రాజ్ కుమార్, సజ్జాద్ అలీ, తదితరులు పాల్గొన్నారు

# రైతు దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించిన

**-గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సూర్యం చౌహాన్**

(ప్రజాజ్యోతి ) డిసెంబర్ 23,



రైతు దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించిన గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సూర్యం చౌహాన్,శివ్వంపేట మండలం భిక్యా తండా,నాను తాండ రైతులను కలిసి వారితో మాట్లాడి వ్యవసాయంలో గల కష్టాలను తెలుసుకున్నారు,అనంతరం రైతులకు శాలువాలు కప్పి,రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో నినావత్,బాల్ సింగ్,ధనావత్.తాఉర్య,కమ్లి,సాలి రామ్,రూప్ సింగ్,వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పంట పండించి మనందరి కడుపు నింపుతున్నారని,ప్రభుత్వాలు రైతులకు మరిన్ని సబ్సిడీ లు అందించి వారికి అండగా ఉండాలన్నారు,జై జవాన్ జై కిసాన్ ,,,,, అని నినాదించారు,ద

# రైతు లేనిదే రాజ్యం లేదు

**-తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్,**

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 23



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముల మైసయ్య యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, రైతులు ఎన్నో కష్టాలు ఎదుర్కొని దేశానికి అన్నం పెడుతున్నారని,రైతు లేనిదే రాజ్యం లేదు అని వారు అన్నారు,ప్రభుత్వాలు రైతులకు మరిన్ని ప్రోత్సాహకాలు అందించి వ్యవసాయ అభివృద్ధికి అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు కోరారు,జై కిసాన్ జై జై కిసాన్,అని నినాదించారు.

# మేలు జాతి పశు సంపద పెంచాలి

**-గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి**

కంగ్టి ,డిసెంబర్ 23(ప్రజాజ్యోతి )



రైతులు తమ పశువులలో ఎద లక్షణాలను సకాలంలో గుర్తించి కృత్రిమ గర్భదారణ టీకాలు వేయించుకొని మేలుజాతి పశు సంపదను పెంచుకోవాలని గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి అన్నారు. సోమవారం కంగ్టి మండల పరిధిలోని నాగన్ పల్లి గ్రామంలో జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో పున రుత్పత్తి కి యోగ్యమైన పశువుల గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వాటికి తాగిన మందులు అందజేశారు. ఈ సందర్బంగా రైతులకు పాడి పశువుల పోషణ. లింగ నిర్ధారిత వీర్యం గురుంచి అవగాహనా కల్పించారు. మరియు కృత్రిమ గర్భ దారణ ధ్వార జన్మించిన మేలు జాతి దూడల ప్రదర్శన చేశారు.వాటికి నట్టల నివారణ మందులను తాపడం జరిగిందన్నారు .ఈ సందర్బంగా గ్రామపాడి రైతులు సూపర్ వైజర్ తుక్కా రెడ్డి.. వి ఏ సూర్య కాంత్. గోపాల మిత్ర రాజేందర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు సూర్య కాంత్, బసవయ్య స్వామి,గోపాల మిత్రలు రాజేందర్,సుమంత్,అలీమ్, పాడి రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలకాలి





**-ముఖ్యమంత్రి రాకతో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతుంది**

**-ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి**

**-ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**

మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 23,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికి , పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ చర్చి వందేళ్ళ వేడుకల్లో మాజీ మంత్రి హరీష్ రావు





మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ చర్చి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందని పేరు పేరునా ప్రతి ఒక్కరికి మాజీ మంత్రి హరీష్ రావు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం నాడు చర్చి ప్రాంగణంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ వందేళ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతోందన్నారు. కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు.ఈ చర్చి నిర్మాణాన్ని ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్ల్స్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారు. 1924 డిసెంబర్ 25న పూర్తయ్యింది. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉంది. మెదక్ ప్రాంతంలో 1914లో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతున్న ప్రజలను చూసి చలించాడు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించాడు. అలా వారి చేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చాడు. చారిత్రాకమైన ఈ చర్చి మన మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం అని తెలిపారు. మీ అందరికి తెలుసు కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేసారు? ఎంత బాగా చూసుకున్నారో మీ అందరికి తెలుసని హరీష్ రావు గుర్తు చేశారు.



క్రిస్టమస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని స్పష్టం చేశారు.క్రిస్టమస్ డే మరుసటి రోజు జరుపుకునే బాక్సింగ్ డేను సెలవుగా ప్రకటించారు. అంటే డిసెంబర్ 25 తో పాటు, 26 న కూడా ఘనంగా పండుగ జరుపుకునేలా రెండు రోజులు సెలువు ఇచ్చిండు. ప్రతి క్రిస్టమస్ పండుగ నాడు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చిండు.కేసీఆర్ ఒక్క మతమని కాదు, హిందూ, ముస్లిం, క్రిస్మస్, సిక్కు ఇలా అన్ని మతాలను సమానంగా గౌరవించి, వారు సంతోషంగా జీవించేలా చూసిండన్నారు .

అన్ని వర్గాలు బాగున్నాయి కాబట్టే హైదరాబాద్, తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వం అనడానికి నిదర్శనంగా నిలుస్తున్నదన్నారు. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు . శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయమని పేర్కొన్నారు. ప్రజలందరికి సుఖ శాంతుల కలగాలని ఆ యేసును ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. మరొక్కసారి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు హరీష్ రావు శుభాంక్షలు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-మండల యువత బిఆర్ ఎస్ అధ్యక్షులు సంతోష్ కుమార్**

కొల్చారం:( ప్రజాజ్యోతి )... డిసెంబర్ 23,

క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని బి ఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు అన్నారు. మండల పరిధిలోని పోతం శెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలలో గ్రామ యువకులు ఐదు టీములుగా ఏర్పడి ఉత్సాహంగా వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. వాలీబాల్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు ఉత్సాహంగా ఉల్లాసంగా వాలీబాల్ ఆటలు ఆడి విజయం సాధించిన జట్లకు ప్రైజ్ మనీ తో పాటు కప్పు మరియు మెమొంటోను అందజేశారు ప్రథమ స్థానం సాధించిన వేణు జట్టుకు పదివేల రూపాయల ప్రైజ్ మనీ ద్వితీయ స్థానం సాధించిన ప్రశాంత్ జట్టుకు 5000 రూపాయల ప్రైజ్ మనీ అందజేసినట్లు సంతోష్ రావు వెల్లడించారు ఈ క్రీడా పోటీలు నిర్వహించడానికి సహకరించిన గ్రామస్తులకు యువకులకు కృతజ్ఞతలు తెలిపారు . వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులకు ప్రైజ్ మనీ అందజేసిన సంతోష్ రావును పోతంశెట్టిపల్లి గ్రామ నాయకులు శాలువాతో సత్కరించి



అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, చిట్యాల యాదయ్య, కొమ్ముల యాద గౌడ్, నెల్లికిష్టయ్య, సాయిని సిద్ధిరాములు, సాయిని రాజేష్, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, గౌరీ శంకర్, ఆరే రవీందర్, సురేష్ గౌడ్, క్రీడా ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్య తప్పదు



**-అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి**

**-సిడిపిఓ హేమా భార్గవి**

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 23

అంగన్వాడి టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్య తప్పదు అని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమ భార్గవి తెలిపారు.సోమవారం శివ్వంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నర్సాపూర్ ప్రాజెక్టు పరిధిలోని ఆరు మండలాల అంగన్వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించి,పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యా బోధన చేయాలన్నారు.గర్భిణీలు బాలింతలు చిన్నారులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు.పిల్లలు,తల్లుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అంగన్వాడి విధులకు సంబంధించి ఆన్లైన్ త్వరగా పూర్తి చేయాలన్నారు.అంగన్వాడి కేంద్రంతో పాటు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ మరియు జిల్లా కోషన్ అభియాన్ కోఆర్డినేటర్,అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## ఓ పరిశ్రమకు చెందిన రాత్రికి రాత్రే అనుమతులు లేకుండా బి.ఆర్.ఎస్ ఫ్లెక్స్ ఇలా ఏర్పాటు

**- అనుమతి ఉన్నదా లేదా అని ప్రజా జ్యోతి అడగగా నాలుగు రోజులు మాత్రమే అంటూ ఈతో పలుకుతున్న కార్మికులు**

**- టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడ ప్రధాన కూడలిలో ఫ్లెక్సీల ఏర్పాటు**

మనోహరాబాద్, డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి)




మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్నటువంటి కార్మికుల సంఘం నాయకునిగా గతంలో బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన మాజీ హోం మంత్రి నైన్ నర్సింహారెడ్డి అల్లుడు శ్రీనివాస్ రెడ్డి, కార్మికుల సంఘం నాయకునిగా గెలిచారు. పర్మనెంట్ ఉన్న కార్మికులతో ఎలక్షన్స్ ఏర్పాటు చేస్తే గ్రామ శివారులో ఉన్న వ్యక్తులతో వెట్టి చాకిరి చేయించుకొని ఎలక్షన్ పెట్టడం ఏంటని పలువురు ఆరోపిస్తున్నారు. నాలుగు రోజులు ముందుగా బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కార్మిక సంఘం నాయకునిగా ప్రధాన కూడలిలో ఎలాంటి అనుమతి లేకుండా ఫ్లెక్స్ ఏర్పాటు చేయడంతో పలువురు వాహనదారులకు పాదాచార్లకు ఇబ్బంది కలుగుతుందని మీడియాతో తెలిపారు. ఈ విషయమే అక్కడ ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న కార్మికులను అడగగా మా నాయకుడు మా ఇష్టం అంటూ వెర్రివి గారు. నాలుగు రోజులు ముందుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి అనుమతి ఎవరిచ్చారు అనేది. జిల్లా పాలనాధికారి ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొండాపూర్ ముప్పిరెడ్డిపల్లి కార్మికులు టెంపరరీ గా పని చేస్తున్న వారు.ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ఏసీ బస్సులో వస్తున్నారు ఏసీల కూర్చొని పని చేస్తుంటే గ్రామ శివారులో ఉన్న పరిశ్రమలో పనిచేస్తూ గ్రామాల నుంచి వచ్చే వారికి వ్యక్తి చాకిరి మిగులుతుందని ఆరోపిస్తున్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**- రైతు వేషధారణలో విద్యార్థుల సందడి**



రాయపోల్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:



రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అందరూ రైతులుగా అలంకరించి కొన్ని రైతు యొక్క ఆవశ్యకతను ఏ విధంగా ఉండాలి అని తెలుసుకోవడం జరిగింది. సోమవారం జాతీయ రైతు దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి పాల్గొని రైతు దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. రైతులేనిదే రాజ్యంలేదని, ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలే అందరికి ఆహారంగా వస్తున్నాయని, దేశానికి రైతు వెన్నుముఖ అని పేర్కొన్నారు. దేశంలో రైతు యొక్క ప్రాముఖ్యతను తెలియపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థుల ద్వారా తెలియజేయడం ఎంతో మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయులు వంశీకృష్ణ మల్లికార్జున స్రవంతి మంజుల శృతి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులు బాగుంటేనే దేశం బాగుంటది.

**-రైతు దినోత్సవం సందర్భంగా చిత్రం వేసిన రామకోటి రామరాజు**






రాయపోల్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి

అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు సబ్బుబిళ్ల మీద రైతు చిత్రాన్ని చిత్రించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ లోకాన్ని నడిపించే ప్రత్యక్ష దైవము రైతన్న అన్నారు. దేశంలో స్వార్థం లేని మనిషిని అంటే రైతన్ననే, దేశానికి అన్నం పెడుతున్న రైతన్న కృషి మాటలో చెప్పలేనిది అన్నారు.

## ఏసు ప్రభువు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దీవించాలి

**-సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలి**




**సిద్ధిపేట ప్రజాజ్యోతి :**

మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏసుప్రభు దీవెనలు మీ అందరి దీవెనలు అందించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ కోరారు. సిద్ధిపేటలోని సి.ఎస్.ఐ చర్చిలో ఆదివారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్తూ ఇమామ్ మాట్లాడుతూ పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అన్యాయం జరిగినందుకే అన్ని వర్గాల వారు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో మీ పాత్ర కూడా ఎంతో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రైస్తవులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే క్రైస్తవుల అభివృద్ధి జరిగిందని అన్నారు. సంవత్సరంలో ఒకసారి వచ్చే క్రిస్మస్ పండుగను కుటుంబ సభ్యులు స్నేహితుల మధ్య సుఖ సంతోషాలతో ఆనందంగా గడుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్ సిద్దిపేట పట్టణ కార్యదర్శి గ్యదరి మధు. సిద్దిపేట పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం ఫయాజ్ నజ్జు ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డ లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. డైట్ చార్జీలు పెంచిన తరువాత విద్యార్థులకు అందిస్తున్న మెనూ పాటించాలని, విద్యార్థులకునాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు.హాస్టల్ పరిసర ప్రాంతాలలో బుష్ క్లియరెన్స్ చేయాలని అన్నారు. హాస్టల్ వాటర్ ప్లాంట్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు ట్యాంక్ లు శుద్ధి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల గ్రౌండ్ లో ఉపయోగపడే మొక్కలు నాటాలని మునగ, జామ, మామిడి కూరగాయలు తదితర మొక్కలు నాటాలని ప్రిన్సిపల్ కు ఆదేశించారు.

# నాలుగు గుంజల పందిరే పక్కా ఇల్లు



- చుట్టూ పాత చీరలే దిక్కు
- చలికి వణుకుతూ జీవనం
- ఓ నిరుపేద కుటుంబం పరిస్థితి
- సహాయం కోసం ఎదురుచూపులు





**జగదేవపూర్:డిసెంబర్23(ప్రజాజ్యోతి)**

రెక్కాడితే కానీ పూట గడవని పరిస్థితి ఆ కుటుంబానిది..తల దాచుకోవడానికి నాలుగు గుంజల పందిరే దిక్కు..చుట్టు పాత చీరలే గోడలు..చలికి వణుకుతూ ఎండకు ఎండుతూ జీవనం సాగిస్తున్నారు ఓ నిరుపేద కుటుంబం.జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి మన్నె శ్రీనివాస్, జ్యోతి దంపతులు. గత పదహారు ఏళ్ల క్రితం శ్రీనివాస్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనాథ జ్యోతిని పెళ్లి చేసుకున్నాడు. అప్పటి స్వగ్రామంలో ఉంటూ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తమకు ఎలాంటి ఆధారం లేకపోవడంతో చిన్నపాటి గుడిసె వేసుకుని బతుకుబండిని లాగిస్తున్నారు. వీరికి కూతురు ఉండగా ప్రస్తుతం పదో తరగతి చదువుతుంది. కాగా గత నాలుగేళ్ల క్రితం నుండి జ్యోతి మూర్ఛ వ్యాధితో బాధపడుతుంది. ప్రభుత్వం హాస్పిటల్ లో వైద్యం చేసుకుంటూ మందులు వాడుతుంది. కాగా ఆరు నెలల నుంచి మరింత అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితం అయింది. భార్య అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబ పోషణ భర్త శ్రీనివాస్ కు భారంగా మారింది. కాగా గత రెండు నెలల క్రితం ఉన్న గుడిసే వానకు తడిచి కూలిపోయింది. ఉన్న గుడిసె కూలిపోవడంతో చేతిలో చిల్లి గవ్వ లేకపోవడం వల్ల నాలుగు గుంజలను వేసుకుని చుట్టూ పాత చీరలను కట్టుకుని చలికి వణుకుతూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆపన్నహస్తం ఎదురుచూస్తున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉండేందుకు గూడు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

# ప్రజలందరి ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం



-సంవత్సర కాలంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేశాం
-భవిష్యత్తు 4 సంవత్సరాలలో
-ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం
-క్రిస్టియన్ ల గౌరవం పెంచేలా త్వరలోనే భవన నిర్మాణం
-2 వేల సంవత్సరాలు దాటిన నిత్య నూతనంగా ఏసుప్రభు ప్రార్ధనలు
-క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ లోని లక్ష్మి గార్డెన్స్ లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది అన్నారు.ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని భవిష్యత్ లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.హుస్నాబాద్ లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలని ఆదేశించారు. మత విశ్వాసం ఏసు ప్రభువు యొక్క ఆలోచన విధానం, ప్రేమ, ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నం అన్నారు.నిత్య నూతనంగా 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్థనలు, ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోతున్నాం అన్నారు. మానవీయ విలువలతో అందరూ కలిసి ఉండి ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ఆప్యాయతలు ముందుకు పోవాలన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరూ బాగుండాలి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నం అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, నియోజకవర్గం లోని 7 మండలాల నుండి హాజరైన ఫాస్టర్లు, క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇంటి పన్నులు ,నల్ల బిల్లులు జోరుగా వసూలు

**చిన్నకోదూర్ ,డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటి పన్నులు కడితేనే ఇందిరమ్మ ఇంట్లో మంజూరు అవుతాయని ప్రజల నుండి ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని. గ్రామాలలో అధికారులతో సర్వే చేస్తున్నారు. దీనిని ఆసరా చేసుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటి పన్ను కడితేనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతుందని ఇంటి పన్ను కట్టకుంటే మీకు ఇల్లు రాదని పేద ప్రజలకు మభ్య పెట్టి భయంత్రులకు గురి చేస్తున్నారు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రెక్క ఆడి తే కానీ డొక్కాడని మేము పోద్దస్తమానం కూలి నాలుగు పనిచేసుకొని 300 రూపాయలు సంపాదిస్తే జీవనం గడుస్తున్న తరుణంలో ఇంటి పన్నులు కట్టడం మూలికే నక్క పై దాటి పండు పడ్డ విధంగా మా బ్రతుకులు తయారయ్యాయని ఆయా గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనిచేద్దాం అంటే కూలి దొరకడం లేదు నెల మొత్తం రోజులలో 15 రోజుల కూలికి పోతే ఇల్లు గడవడం కష్టంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఎంతో ఆసరా అవుతుందని పేద ప్రజలకు అండగా ప్రభుత్వం ఉంటుందని 10 సంవత్సరాల కాలంలో ప్రజలు సొంతింటి కలల నిజం చేసుకునే ఋణములో గ్రామపంచాయతీలు దీన్ని ఆసరాగా తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ప్రజాప్రతినిధులు  అధికారులు బలవంతపు ఇంటి పన్నులు వసూలపై చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తో కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మాణ కూలి మృతి

**రాయపోల్  డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**




ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో కొండపోచమ్మ కాలువ నిర్మాణకూలి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వినుకొండ గ్రామానికి చెందిన ఈర్ల కోటి,ఈర్ల అంజిబాబు (19) ఇద్దరు అన్నదమ్ములు రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో గత మూడు నెలలుగా నివాసముంటూ కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులలో సెంట్రింగ్ కూలీలుగా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం ముంగిస్ పల్లి గ్రామ పరిధిలో కాంక్రీట్ లోడ్ వాహనం కాంక్రీట్ ఖాళీ చేసే సందర్భంలో ఆరేపల్లి నుంచి ముంగిస్ పల్లి వెళ్లే ఎల్ టీ 3 లైన్ 11 కెవి విద్యుత్ తీగ కాంక్రీట్ వాహనానికి తగిలింది.అదే సమయంలో అంజిబాబు వాహనమును ముట్టుకోవడంతో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ అంజిబాబు మృతి చెందాడు. మృతుడి సోదరుడు ఈర్ల కోటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఏఎస్ఐ కృష్ణంరాజు తెలిపారు.

# కుటుంబం కలహాలతో యువకుడు ఆత్మహత్య

**రాయపోల్ /దౌల్తాబాద్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:**

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ ఘటన మండల పరిధిలోని ముత్యంపేట్ లో జరిగింది. ఏఎస్ఐ సాయిలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.ముత్యాంపేట్ గ్రామానికి చెందిన తొడంగి భాస్కర్ (27) కు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల కు చెందిన విజయ లక్ష్మీ తో 5 సంవత్సరాల కిందట ప్రేమవివాటుంబ సమస్యల వల్ల తరుచూ భార్యాభర్తలకు గొడవలు జరిగేవి ఈ క్రమంలో  జీవితంపై విరక్తి చెందిన భాస్కర్ ఆదివారం తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటనపై మృతుడి భార్య విజయలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సాయిలు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.





# కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థుల ఘనవిజయం

**దుబ్బాక,ప్రజా జ్యోతి**



యువర్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఫౌండర్ కరాటే మాస్టర్ శ్రీకాంత్ ని శాలువాతో ఛాంపియన్షిప్ కప్పుతో అభినందించారు.జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు రెండు బంగారు రెండు వెండి పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు , అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు.  డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం మేడ్చల్ లక్ష్మి ఫంక్షన్ హాల్లో జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ మేఘన గోల్డ్ మెడల్ , శర్వాణి  సిల్వర్ మెడల్, గాయత్రి వివేకానంద విద్యాలయం నిశాల్ సిల్వర్ మెడల్, మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్ సాధించారు. బంగారు వెండి పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ  డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారు అభినందించారు.  ఆర్ఎస్ఎస్  కాయ్ వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, సురేందర్,  అభినందించారు.

# క్రీడాకారుని సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

జాతీయ స్థాయి చదరంగంలో సత్తా చాటుతున్న కేశబోయిన మహేందర్ స్వరూప కుమారుడు సుప్రీత్ ను సోమవారం పట్టణ కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.  అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోచ్ అనూప్ కుమార్ వద్ద శిక్షణ తీసుకుంటున్నట్లు, 18 ఏళ్ల విభాగంలో గ్రాండ్ మాస్టర్ గా నిలిచిన దోమ్మరాజు గుకేష్ ను స్ఫూర్తిగా తీసుకొని సాధన చేస్తున్నట్లు 1489  ప్రపంచ చెస్ రేటింగ్ క్రీడాకారుడు సుప్రీత్ తెలిపారు.ద

# మంత్రి పొన్నం ప్రభాకర్  ను సన్మానించిన క్రైస్తవ సోదరులు



**హుస్నాబాద్ డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):**

హుస్నాబాద్ నియోజకవర్గంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా  బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని సత్కరించారు. మంత్రి పుష్పగుచ్చం అందజేస్తూ, ఆయన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, యువత పెద్దఎత్తున పాల్గొని క్రిస్మస్ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ యూత్ క్రైస్తవ అధ్యక్షులు పెద్దెల్లి ఆశిష్, ప్రధాన కార్యదర్శి వనకర్, ఉపాధ్యక్షులు ఇసాక్, కర్ణాకర్, సహాయక కార్యదర్శి సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.